# శ్రీ శివానంద సంస్తవము

ప్రథమ భాగము

శ్రీ శంకర భగవత్పాద ప్రణీతము

## శ్రీ శివానంద లహరి

సంస్కృతాంధ్రాన్వయ సహితము

## శ్రీ చంద్రశేఖర స్తవము

ద్వితీయ భాగము – స్వతంత్ర రచన



కర్త : పి.వి. శ్రీనివాసమూర్తి, తిరుపతి.

ముద్రణ

శ్రీ ధనలక్ష్మి ప్రింటింగ్ ప్రెస్.

తిరుపతి.

సర్వస్వామ్యములు గ్రంథకర్తవి.



This book is Published
With the Financial assistance of
The Tirumala Tirupati Devasthanams
Under their Scheme
"Aid to Publish Religious Books"

ప్రతులకు

పి. లీలావతి

శ్రీ శారదానిలయము

18-2-192, అశోకనగరము

తిరుపతి.

వెల: 12-00

శ్రీవాణీప్రసన్నాభవతు



మద్గురువరేణ్యులు శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మ గారికి

# అంకితము

తే॥ గీ॥ గౌరిపెద్దివారి హృదయకంజమునకు
నంకితంబు గావించితి నధికభక్తి
శ్రీ శివానంద సంస్తవశ్రీలు చెలఁగి
విశ్వకళ్యాణ సంసిద్ధి వెలయఁజేయ.

మ॥ తలఁతున్ మద్గురుశేఖరున్ సకల విద్యానాథ సంభావ్యునిన్
లలితాచారవిరూఢనైష్ఠికుని ప్రహ్లాదప్రజ్ఞాసార చిత్తాబ్జునిన్
కలితాపాంగతరంగ భూషిత లసత్కావ్యార్థతాత్పర్యునిన్
విలసచ్ఛిష్యుని రామసుబ్రయకవిన్ విజ్ఞాన సర్వేశ్వరున్

శ్రీవాణీప్రసన్నా భవతు

# ము న్ను డి

భక్తిగానీ-భాషానురక్తిగానీ-సాహిత్యాసక్తిగానీ ఆస్తికగు సమాజం నుండీ వ్యక్తమైనప్పుడే యవి సజీవంగా చిరస్థాయిగా మనగలుగుతాయి ఇది విజ్ఞులకెల్ల తెలిసిన విషయమేగానీ అన్యంగాదు. ముఖ్యంగా భక్తిభావ సంపన్నమయిన "శ్రీ శివానందసంస్తవము" అను ఈకృతి ఏతత్ప్రయోజనాన్ని యాశించి గావింపబడింది.

ఇందలి ప్రథమభాగం

జగద్గురువులగు శ్రీ శ్రీ శ్రీ శంకరాచార్యులవారు రచించిన 'శివానందలహరి" అను ప్రసిద్ధ సంస్కృతకృతికాంధ్రానుకృతి

ఆదిశంకరులవారి భక్తిభావం - మధుర గంభీరమైన సంస్కృత భాషాతత్త్వం కొంతవఱకైనా సామాన్య పాఠకులకు అందివ్వాలనే ఆశయంతో "శివానందలహరి" అనువదించటం జరిగింది

ఇతఃపూర్వం శంకరుల భాష్యాన్ని ఆధారంగా చేసుకొని నేను శ్రీ విష్ణుసహస్రనామ స్తోత్రానికి వ్రాసినప్రతి పదటీక భక్తజనామోదాన్ని పొందింది.

ఇప్పుడీకృతిని అనువాదం చేయటంలో నేనొకపద్ధతిని అనుసరించాను. "పాఠకునకు భావబోధ సంపూర్ణ వాక్యం ద్వారానే కలుగుతుంది." అని ప్రసిద్ధ విద్యావేత్తల మతం. అగుటంజేసి శ్రీ శంకరులవారి ప్రతి శ్లోకానికి సంస్కృతంలో అన్వయం - ఆ సంస్కృతాన్వయవాక్యానికి వీలైనంతవఱకు అనుగుణంగా ఉండేటట్లు తెలుగువాక్యరూపం దిద్ది తీర్చుకొంటూ వచ్చాను. దండాన్వయ రూపంలోనున్న విషయాన్ని గ్రహించిన పిమ్మట శంకరులవారిశ్లోకంలోని రచనా శిల్పాన్ని-భక్తిభావాన్ని ఆకళించుకొని

# శ్రీవాణీ ప్రసన్నాభవతు

సామాన్యులుకూడా సంస్కృత భాషాభిజ్ఞులుగా పెంపొందగలరని భావిస్తున్నాను.

ఈవిధముగా అనువాదం చేసేటప్పుడు తెలుగు జాతీయమైన వాక్యనిర్మాణ పద్ధతి కొన్నియెడల దెబ్బతిన్నదన్న సత్యం నాకు తెలియనిదిగాదు. అయినా భక్తితోపాటు సంస్కృత భాషాభిరుచిని సామాన్యులకు చూపడమే నాధ్యేయం. ఈవిధంగా వ్రాసిన యీ "శివానందలహరి" అనువాదం సహృదయ పాఠకుల నాకర్షించి నప్పుడే నాకృషి సఫలమైనట్లుగా భావిస్తాను.

ఇక-నీ "శ్రీశివానంద సంస్తవము" నందలి రెండవభాగం-నా "చంద్రశేఖర స్తవము" అనే శతకం ఇది స్వతంత్రము. శివభక్తిని కురిపించే పురాణగాధల సారాన్ని గ్రహించి యిందలి పద్యాల్లో నిక్షేపించి శిల్పంతో తీర్చిదిద్దాను. కొన్నియెడల-స్వానుభవ సమకాలీన సంఘపరిస్థితులు కూడా చోటుచేసికొన్నాయి. అవి పాఠకుల హృదయాలలో నిలిచి జీవించినప్పుడు చక్కని ఫలితాన్ని యివ్వగలుగుతాయి అది నా అకాంక్ష

ఏది యేమైనా - అన్నింటికీ సహృదయ విమర్శకులే సముచిత న్యాయ నిర్ణేతలు.

ఇట్లు;

సరసకవితాభిమాని

పి. వి. శ్రీనివాసమూర్తి

తిరుపతి.

శ్రీవాణీప్రసన్నా భవతు

# కృతజ్ఞతాంజలి

ముందుగా ఈ కృతికి సూర్యావలోకన ప్రాప్తిగావించుటకు ఆర్థికంగా సహాయపడిన శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానముల కార్యనిర్వహణాధికారులకు వారిబృందమునకు కృతజ్ఞతాంజలులను సమర్పించు కొంటున్నాను

ఏ కృతికైనా మనోహరాకృతి లభించాలంటే ఒప్పు తప్పరయు సజ్జనులకు వినిపించాలి. వారియామోదం పొందాలి. ఎట్టి పరిస్థితుల్లోను "జీర్ణమంగే సుభాషితమ్మ"ను మాట కుదాహరణం కారాదు. ఈకృతిని వ్రాసేటప్పుడే చాలామంది పండితులకు వినిపించడం జరిగింది. నాకృతిని ఆసాంతం విని యానందించినందులకు భాష్యాంత వ్యాకరణ వేత్తలగు బ్రహ్మశ్రీ ఇంద్రగంటి కృష్ణమూర్తి శర్మగారికి- నాకు అబాల్యమిత్రులగు విద్వచ్ఛిరోమణులు సముద్రాల లక్ష్మణయ్యగారికిని ఈసందర్భంలో కృతజ్ఞతలు తెల్పుకొంటున్నాను. అట్లే దీనిని విని సముచిత సలహాలనొసంగిన కవి పండిత మిత్రులందరికీ నమస్సు లర్పిస్తున్నాను.

ఈ కసీకృతిలోని భావాల కద్దంపట్టినట్లుగా అట్టమీద ఆదిశంకరుల వారి చిత్రపటాన్ని రూపించిన మిత్రశ్రీ చంద్రశేఖర్ గారికి నా యభివందనములు.

ఉన్నతవిలువతో ఈగ్రంథాన్ని చక్కగా అచ్చుగావించిన శ్రీ ధనలక్ష్మి ముద్రణాలయంవారు అభినందనీయులు - ఈకృతి సుందరాకృతి పొందుటకు తోడ్పడిన వారందరికీ నావందనములు-

తిరుపతి.
18-9-1993.

కృతికర్త
పి. వి. శ్రీనివాసమూర్తి.

# శ్రీ శివానందసంస్తవము

(ప్రథమ భాగము)

శ్రీ శంకర భగవత్పాద ప్రణీతము

# శివానందలహరి

(సంస్కృతాంధ్రాన్వయ సహితము)

శ్లో॥ కలాభ్యాం చూడాలంకృత శశికలాభ్యాం నిజతపః
ఫలాభ్యాం భక్తేషు ప్రకటితఫలాభ్యాం భవతు మే
శివాభ్యా మస్తోక త్రిభువన శివాభ్యాం హృది పున
ర్భవాభ్యా మానంద స్ఫురదనుభవాభ్యాం నతి-రియమ్

అన్వయమ్. కలాభ్యాం
చూడాలంకృత శశికలాభ్యాం
నిజతపః ఫలాభ్యాం
భక్తేషు ప్రకటిత ఫలాభ్యాం
అస్తోక త్రిభువన శివాభ్యాం
హృది పునర్భవాభ్యాం
ఆనందస్ఫురదనుభవాభ్యాం
శివాభ్యాం- మే- ఇయం- నతిః- భవతు

---

భావము:- జ్ఞానకళాస్వరూపులను
సిగలచేనలంకరింపఁబడిన చంద్రకళలను గలవారును
తన తపస్సులకు ఫలమగువారును
భక్తులయందుఁ బ్రకటింపఁబడిన వరములను గలవారును
విస్తారమగు ముల్లోకములకు శుభంకరులగు వారును
భక్తహృదయమునందు మరల జన్మించు వారును
ఆనందముతోఁ బ్రకాశించు ననుభవమును గలవారును
అగు
ఉమా మహేశ్వరులకు నాయొక్క యీ నమస్కారమగుగాక

---

శ్రీ వాణీప్రసన్నార్భవతు

శ్లో॥ గళంతీ శంభో! త్వచ్చరితసరితః, కిల్బిషరజో
దళంతీ ధీకుల్యాసరణిషు పతంతీ, విజయతామ్
దిశంతీ సంసారభ్రమణ పరితాపోప శమనం,
వసంతీ మచ్చేతో హ్రదభువి, శివానందలహరీ॥

అన్వయమ్:- హే శంభో!

త్వచ్చరితసరితః-గళంతీ

కిల్బిషరజః - దళంతీ

ధీకుల్యాసరణిషు - పతంతీ

సంసారభ్రమణతాపోపశమనం - దిశంతీ

మచ్చేతో హ్రదభువి - వసంతీ

శివానందలహరీ - విజయతామ్॥

---

భావము:- ఓ శంకరా!

నీచరిత్రయను నదినుండి ప్రవహించు చున్నదియును

పాపధూళిని పోగొట్టుచున్నదియును

బుద్ధులను పిల్లకాలువలమార్గములందు పారుచున్నదియును

(జనన మరణాదులతోగూడిన) సంసారమునందు ద్రిమ్మరుటవలన

గల్గిన సంతాపమును చల్లార్చునదియు

నా హృదయ సరోవరసీమయందు నివసించుచున్నదియును

అగు

శివానందలహరి విజయమునొందుగాక!

---

శ్రీ వాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ త్రయీవేద్యం హృద్యం త్రిపురహర మాద్యం త్రిణయనం
జటాభారోదారం చలదురగహారం మృగధరం
మహాదేవం దేవం మయిసదయ భావం పశుపతిం
చిదాలంబం సాంబం శివ మతివిడంబం హృది భజే॥

అన్వయమ్:- త్రయీవేద్యం
హృద్యం
త్రిపురహరం-అద్యం
త్రిణయనం - జటాభారోదారం
చలదురగహారం
మృగధరం - మహాదేవం
పశుపతిం - చిదాలంబం
అతివిడంబం - సాంబం
మయిసదయ భావం
దేవః - శివం - హృది - భజే॥

భావము:- మూడు వేదములచేతఁ దెలియఁ బడువాఁడును
మనోజ్ఞమైన వాఁడును
త్రిపురములను సంహరించిన వాఁడును - సృష్టికి మొదటివాఁడును
మూఁడు కన్నులను గలవాఁడును-జడలబరువుచేనుదారుడైనవాడును
సంచలించు సర్పమాలను గలవాఁడును
సారంగధరుఁడును - మహాదేవుఁడును
పశుపతియును - జ్ఞానాధారుఁడును
అధికముగా సృష్టిననుకరించు వాఁడును-సాంబశివుఁడును
నాయందు గృపతోడి మనస్సునుగల వాఁడును
దేవుడైన పరమేశ్వరుని హృదయమునందారాధింతును.

శ్రీ వాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ సహస్రం వర్తంతే - జగతి - విబుధాః క్షుద్రఫలదాః
న మన్యే-స్వప్నేవా-తదనుసరణం తత్కృతఫలం
హరిబ్రహ్మాదీనామపి నికటభాజా మసులభం
చిరం యాచే, శంభో! శివ! తవపదాంభోజ భజనమ్

అన్వయమ్:- హే శంభో!

జగతి క్షుద్రఫలదాః-విబుధాః

సహస్రం - వర్తంతే॥

తదనుసరణం - తత్కృతఫలం

సప్నేవా - నమన్యే॥

హేశివ!

నికటభాజాం - హరిబ్రహ్మాదీనాం - అపి-అసులభం

తవ - పదాంభోజ భజనం

చిరం - యాచే।

---

భావము:- ఓ శంకరా!

ప్రపంచమునందు నీచఫలములనిచ్చు దేవతలు

వేలకొలది గలరు

వారిననుసరించుటగానీ - వారిచే గలుగు ఫలమునుగానీ

కలలోగూడ తలంపను

ఓ పరమేశ్వరా!

దగ్గరనున్న హరిబ్రహ్మాదులకు సహితము సులభముగాని

నీ పాద పద్మములను బూజించుట

సదా యాచించెదను.

---

## శ్రీ వాణీప్రసన్నాభవతు

శ్లో॥ స్మృతౌ శాస్త్రే వైద్యే శకున కవితాగాన ఫణితౌ
పురాణే మంత్రే వా స్తుతినటన హాస్యేష్వచతురః
కథం రాజ్ఞాం ప్రీతిర్భవతి మయి కోఽహం పశుపతే!
పశుం మాం సర్వజ్ఞ! ప్రథితకృపయా పాలయ విభో!

అన్వయమ్:- హే పశుపతే!

స్మృతౌ-శాస్త్రే-వైద్యే-శకున కవితా గాన ఫణితౌ
పురాణే-మంత్రే-స్తుతి నటన హాస్యేషు-వా
అచతురః
హే సర్వజ్ఞ!
రాజ్ఞాం-ప్రీతిః-మయి-కథం-భవతి!
అహం-కః!
హే విభో! ప్రథితకృపయా-పశుం-మాం-పాలయ

---

భావము:- ఓ పశుపతీ!

ఏ యొక్క స్మృతి యందు గాని. శాస్త్రమునందు గాని,
వైద్యము నందు గాని, శకున కవితా గాన భాషణములందు గాని
పురాణమునందు గాని-మంత్రమునందు గాని
స్తుతి నాట్యహాస్యము లందు గానీ-నేర్పరిని గాను
ఓ సర్వజ్ఞ!
రాజులయభిమానము నాయందెట్లు గలుగును
నేనెవ్వడను
ఓ ప్రభూ!
గొప్పదయతో అజ్ఞానినైన నన్ను పాలింపుము

---

శ్రీ వాణీ ప్రసన్నా భవతు

శ్లో॥ ఘటోవా-మృత్పిండో-ఽప్యణురపి-చ ధూమాగ్నిరచలః
పటోవా-తంతుర్వా-పరిహరతి కిం-ఘోరశమనమ్
వృథా కంఠక్షోభం వహసి-తరసా తర్కవచసా
పదాంభోజం శంభోర్భజ-పరమ సౌఖ్యం వ్రజ-సుధీః

అన్వయమ్:- హే సుధీః!

ఘటః వా-మృత్పిండః వా-
అణుః అపి-అచలః అపి-ధూమ+అగ్నిః చ
పటః వా-తంతుః వా
ఘోర శమనం-పరిహరతి-కిమ్?
తర్కవచసా-వృథా కంఠక్షోభం
వహసి॥
శంభోః పదాంభోజం భజ॥
తరసా పరమ సౌఖ్యం వ్రజ॥

---

భావము:- ఓ సుమతీ!

కుండ గానీ. మట్టిముద్ద గానీ,
అణువైనను, పర్వతమైనను, పొగయైనను
వస్త్రము గానీ. నూలు గానీ
భయంకర మృత్యువును. పోగొట్టునా? యేమి?
ఆవేశమున తర్కవాక్కులతో.
అప్రయోజనమగు కంఠక్షోభను. వహించుచున్నావు
పరమేశ్వరుని పాదపంకజములను పూజింపుము
వెంటనే-మోక్ష సౌఖ్యమును అనుభవింపుము

---

**శ్రీ వాణీప్రసన్నా భవతు**

శ్లో॥ మనస్తే పాదాబ్జే నివసతు, వచస్స్తోత్ర ఫణితౌ,
కరశ్చాభ్యర్చాయాం, శ్రుతిరపి కథాకర్ణన విధౌ,
తవ ధ్యానేబుద్ధి, ర్నయనయుగళం మూర్తివిభవే,
పరగ్రంథాన్-కై-ర్వా-పరమశివ! జానే పరమతః॥

అన్వయమ్:- హే పరమశివ!

తే పాదాబ్జే-మనః
స్తోత్రఫణితౌ-వచః
అభ్యర్చాయాం-చ-కరః
కథాకర్ణనవిధౌ-శ్రుతిః అపి
తవ ధ్యానే-బుద్ధిః
మూర్తివిభవే-నయనయుగళం
నివసతు
పరమతః - పరగ్రంథాన్-వా-కైః జానే

భావము:- ఓ పరమేశ్వరా!

నీపాదకమలములయందు నామనస్సు-సన్నుతి వాక్యములందు వాక్కు-
పూజించుటయందుహస్తము-నీకథనాలకించు నియమమునందుచెవియు
నీధ్యానమునందు (నా) బుద్ధి-
నీరూపవిభవము నందు కన్నులజంట ఉండనిమ్ము
పారమ్యబుద్ధితో పరగ్రంథములను నేవెంతులకు తెలిసికొనవలెను

---

శ్రీ వాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ యథా బుద్ధి-శ్శుక్తౌ రజతమితి-కాచాశ్మని మణిః
జలే పైష్టేక్షీరం భవతి-మృగతృష్ణాసు సలిలం
తథా దేవభ్రాంత్యా-భజతి భవదన్యం జడజనః
మహాదేవేశం-త్వాం- మనసి చ-న మత్వా పశుపతే!

అన్వయమ్:- హే పశుపతే!

శుక్తౌ-రజత మితి-
కాచాశ్మని-మణిః (ఇతి)-పైష్టే జలే-క్షీరం (ఇతి)
మృగతృష్ణాసు-సలిలం (ఇతి)-బుద్ధిః యథా భవతి
తథా జడజనః-మహాదేవేశం-త్వాం
మనసి-నమత్వా
దేవభ్రాంత్యా-భవదన్యం భజతి॥

భావము:- ఓ పశుపతీ!

ముత్యపుచిప్పయందు-వెండియని
గాజురాతియందు-మణియని, పిండినీటియందు-పాలను
ఎండమావులందు-జలమను-బుద్ధి యెట్లు కలుగుచున్నదో
అట్లే మూర్ఖుడు, మహాదేవుడవైన నిన్ను
మనస్సునందు తలంపక,
దేవభ్రాంతితో నీకంటె వేరగు వానిని బూజించుచున్నాడు

**శ్రీ వాణీప్రసన్నాభవతు**

శ్లో॥ గభీరే కాసారే విశతి విజనే ఘోరవిపినే
విశాలే శైలే చ భ్రమతి కుసుమార్థం జడమతిః
సమర్ప్యైకం చేతస్సరసిజ ముమానాథ భవతే
సుఖేనావస్థాతుం జన ఇహ న జానాతి కిమహో!

అన్వయమ్:- హే ఉమానాథ!

జడమతిః-కుసుమార్థం-గభీరే-కాసారే-విశతి।
విజనే ఘోరవిపినే-విశాలే-శైలే చ భ్రమతి।
చేతస్సరసిజం-భవతే।
తం-ఏకం-సమర్ప్య-సుఖేన-అవస్థాతుం
ఇహ-జనః-న జానాతి
అహో! కిమ్?

---

భావము:- ఓ గిరిజావల్లభా!

బుద్ధిహీనుడు పూలకై లోతైన సరోవరమునందు దిగుచున్నాడు
జనులులేని భయంకరారణ్యము నందు
విశాలపర్వతము నందును భ్రిమ్మరుచున్నాడు
హృదయారవిందమున్నది గదా!
దాని నొక్కదానిని సమర్పించి సుఖముగానుండుటకు
ఇచ్చోట నరుడెరుంగకున్నాడు
అహో! యేమిచిత్రము?

---

**శ్రీ వాణీ ప్రసన్నాభవతు**

శ్లో॥ నరత్వం దేవత్వం నగవనమృగత్వం మశకతా
పశుత్వం కీటత్వం భవతు విహగత్వాది జననమ్
సదా త్వత్పాదాబ్జస్మరణ పరమానందలహరీ
విహారాసక్తం చేద్ధృదయ మిహ కిం? తేన వపుషా

అన్వయమ్:-

నరత్వం దేవత్వం నగవనమృగత్వం
మశకతా పశుత్వం కీటత్వం విహగత్వాది జననం
**భవతు॥**
ఇహ సదా-హృదయం-త్వత్పాదాబ్జస్మరణ
పరమానందలహరీ-విహారాసక్తం చేత్-
తేన వపుషా కిమ్?

---

భావము:-

మానవత్వము దేవత్వము, పర్వతాటవీ జంతుత్వము,
మశకత్వము, పశుత్వము, క్రిమిత్వము, పక్షిత్వాది జన్మము
సంభవించును గాక!
ఇచ్చట ఎల్లప్పుడు హృదయము, నీపాదపద్మధ్యానము
వలనగల్గు పరమానందతరంగములయందు విహారేచ్ఛ
గలదైనచో. ఆశరీరముతోఁబనియేమి?

---

శ్రీ వాణీప్రసన్నారవతు

శ్లో॥ వటు ర్వా, గేహీ వా, యతిరపి, జటీ వా, తదితరో
నరో వా, యః కశ్చిద్భవతు, భవ! కిం తేన భవతి?
యదీయం హృత్పద్మం, యది భవదధీనం పశుపతే!
తదీయ స్త్వం శంభో! భవసి భవభారం చ వహసి॥

అన్వయమ్:- హే భవ,

నరః-వటుః వా. గేహీ వా,
యతిరపి-జటీ వా తదితరః వా,
యః కశ్చిత్ భవతు
తేన కిం భవతి?
హే పశుపతే! యదీయం హృత్పద్మం
భవదధీనం భవతి-హే శంభో! త్వం తదీయః భవసి।
భవభారం చ వహసి॥

---

భావము:- ఓ పరమేశ్వరా!

మానవుడు బ్రహ్మచారిగానీ, గృహస్థుడుగానీ,
సన్యాసిగానీ-ఋషిగానీ-వారికంటె వితరుడైనను
ఎవ్వడైనను గానిమ్ము
వానితో నేమగుచున్నది?
ఓపశుపతీ! ఎవ్వని హృదయారవిందము
నీయధీనమగుచున్నదో. ఓ శంకరా! నీవువానివాడవగుచున్నావు
(వాని) సంసారభారమును కూడా వహించుచున్నావు

---

శ్రీ వాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ గుహాయాం-గేహే వా-బహిరపి-వనే వా౽ద్రిశిఖరే
జలే-వా-వహ్నౌ-వా-వసతు-వసతేః కిం వద ఫలమ్?
సదా యస్యై వాంతఃకరణమపి-శంభో! తవ-పదే
స్థితం చే ద్యోగో౽సౌ-చ-పరమయోగీ-స చ సుఖీ॥

అన్వయమ్:- హే శంభో!
గుహాయాం-గేహే వా
బహిరపి-వనే వా-అద్రిశిఖరే వా
జలే వా-వహ్నౌ వా-వసతు।
వసతేః కిం ఫలమ్? వద॥
సదా-యస్యైవ-అంతఃకరణమపి
తవ పదే స్థితం చేత్
అసౌ యోగః॥ సః పరమయోగీ-చ॥
సః సుఖీ చ (భవతి)

---

భావము ఓ శంకరా!
గుహయందో-యింటియందో
వెలుపలి ప్రదేశమునందో-అడవియందో-కొండకొమ్మనందో
నీటియందో-నిప్పునందో వసించవచ్చును!
(అట్లు) నివసించుటవలన ఏమిప్రయోజనము? చెప్పుము
ఎల్లప్పుడు-ఎవ్వని హృదయమైనను
నీ పాదములయందుండునేని అదియే యోగము
అతడే పరమయోగియగును వాడే సుఖవంతుడగుచున్నాడు

---

శ్రీ వాణీ ప్రసన్నా భవతు

శ్లో॥ అసారే సంసారే నిజభజనదూరే జడధియా
భ్రమంతం మా మంధం పరమ కృపయా పాతు
ముచితమ్
మదన్యః కో దీనస్తవ కృపణరక్షాతి నిపుణః
త్వదన్యః కో-వా-మే-త్రిజగతి-శరణ్యః-పశుపతే!

అన్వయమ్;-

అసారే నిజభజనదూరే - సంసారే
జడధియా భ్రమంతం - అంధం - మాం
పరమకృపయా - పాతుం - ఉచితమ్॥
హే పశుపతే!
త్రిజగతి-తవ-మదన్యః-దీనః-కః?
కృపణ రక్షాతినిపుణః-త్వదన్యః శరణ్యః?
మే-కః?

---

భావము:-

నిస్సారమును - పూజించుటకు ,దూరమువగు-సంసారమునందు
మందబుద్ధితో భ్రిమ్మరుచున్న-గ్రుడ్డివాడనైన-నన్ను
మిక్కిలి దయతో - రక్షించుటకు యుక్తము
ఓ పరమేశ్వరా!
ముల్లోకములయందు నీకు నాకంటె దీనుఁ డెవ్వఁడు (గలడు)
దీనరక్షాదక్షుఁడవగు నీకంటె ఇతరుఁడగు రక్షకుడు
నాకెవ్వఁడు (ఉన్నాఁడు)

---

శ్రీ వాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ ప్రభుస్త్వం-దీనానాం ఖలు పరమబంధుః పశుపతే!
ప్రముఖ్యోఽహం-తేషామపి కిముత? బంధుత్వ
మనయోః
త్వయైవ క్షంతవ్యాః శివ మదపరాధాశ్చ సకలాః
ప్రయత్నాత్కర్తవ్యం మదవన-మియం బంధుసరణిః॥

అన్వయమ్:-

హే పశుపతే!
త్వం ప్రభుః దీనానాం పరమబంధుః ఖలు
తేషాం అపి అహం ప్రముఖ్యః॥
అనయోః బంధుత్వం కిముత?
హే శివ!
సకలాః మదపరాధాః-చ-త్వయా ఏవ క్షంతవ్యాః
ప్రయత్నాత్ మదవనం కర్తవ్యం
ఇయం - బంధుసరణిః

---

భావము - ఓ పరమేశ్వరా!
నీవు రాజవు-దీనులకు పరమబంధువుగదా!
వారిలోగూడ నేను అగ్రగణ్యుడను
మనయిద్దరి బంధుత్వ మెంతటిది (గొప్పది)
ఓ శంకరా!
నాదోషములన్నింటిని గూడ నీచేతనే క్షమింపదగినవి
ప్రయత్నముచే నన్ను రక్షించుట చేయదగినది.
ఇయ్యది చుట్టరికపు పద్ధతి.

---

### శ్రీ వాణీ ప్రసన్నాస్తు

శ్లో॥ ఉపేక్షా నో చేత్ కిం న హరసి భవద్ధ్యాన విముఖాం
దురాశాభూయిష్ఠాం విధిలిపి మశక్తో యదిభవాన్
శిరస్త ద్వైధాత్రం ననఖలు సువృత్తం పశుపతే!
కథంవా నిర్యత్నం కరనఖముఖేనైవ లులితమ్

**అన్వయమ్:-** హే పశుపతే!

ఉపేక్షా - నోచేత్

దురాశాభూయిష్ఠాం - భవద్ధ్యాన విముఖాం-విధిలిపిం

కిం-న-హరసి?

భవాన్ - అశక్తః-యది

తత్ - సువృత్తం - వైధాత్రం - శిరః

కరనఖముఖేన+ఏవ

కథం - వా - నిర్యత్నం - లులితమ్?

---

**భావము:-**

ఓ పరమేశ్వరా!

(నీకు) అశ్రద్ధ లేకున్నచో

దురాశతోఁగూడినదగు-నీధ్యాన వ్యతిరేకమునగు బ్రహ్మవ్రాతను

(నీవు) ఎందులకు తొలఁగొట్టకున్నావు?

(దానికి) నీవు శక్తిలేనివాఁడవైనచో

ఆ దృఢమైన బ్రహ్మసంబంధమగు శిరస్సును

చేతిగోటి మొనతోడనే

ఎట్లు ప్రయత్నములేకుండనే త్రుంచబడినది?

---

శ్రీ వాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ విరించి ర్దీర్ఘాయు-ర్భవతు, భవతా-తత్పర శిర
శ్చతుష్కం-సంరక్ష్యం, స ఖలు-భువి దైన్యం
లిఖితవాన్,
విచారః-కో-వా, మాం విశద కృపయా-పాతి,శివ!తే
కటాక్షవ్యాపార,స్స్వయమపి-చ దీనావన పరః॥

అన్వయమ్:- విరించిః దీర్ఘాయుః భవతు।
తత్ పరశిరశ్చతుష్కం భవతా సంరక్ష్యమ్।
సః భువి దైన్యం లిఖితవాన్ ఖలు ॥
హేశివ: దీనావనపరః-తే-కటాక్ష వ్యాపారః
స్వయం--విశదకృపయా-మాం పాతి॥
అపిచ- కః వా విచారః?

---

భావము: బ్రహ్మదేవుడు దీర్ఘాయుష్మంతుడగు గాక.
అతనిదయిన మిగిలిన నాల్గుతలలు నీచే కాపాడదగినవి.
అతడు పుడమియందు దైన్యమును వ్రాసినాడుగదా
ఓసర్వేశ్వరా! దీనులను రక్షించుటయందాసక్తిగలదియగు
నీకటాక్ష వీక్షణ వ్యాపారము
స్వయముగా నన్ను స్పష్టమైనదయతో రక్షించుచున్నది
అయినప్పుడు చింత యెక్కడిది?

## శ్రీవాణీ ప్రసన్నా భవతు

*శ్లో॥ ఫలా-ద్వా-పుణ్యానాం, మయి- కరుణయా వా-*
*త్వయి విభో!*
*ప్రసన్నేఽపి-స్వామిన్! భవదమల పాదాబ్జ*
*యుగళమ్*
*కథం పశ్యేయం?, మాం-స్థగయతి-నమస్సంభ్రమ*
*జుషాం*
*నిలింపానాం శ్రేణి, ర్నిజ కనక మాణిక్యమకుటైః॥*

అన్వయమ్:- హే విభో! పుణ్యానాం ఫలాత్-వా.
**మయి కరుణయా**
హే స్వామిన్! ప్రసన్నే+అపి
**భవదమల పాదాబ్జ యుగళం**
**కథం పశ్యేయమ్?**
నమస్సంభ్రమజుషాం నిలింపానాం శ్రేణిః
**నిజకనక మాణిక్య మకుటైః**
**మాం స్థగయతి**

---

**భావము:** ఓ ప్రభూ! పుణ్యముల ఫలమువలననో లేక
నాయందలి దయవలననో గాక
ఓ స్వామి! (నీవు) ప్రసన్నుడవైనప్పటికిని
నిర్మలమైన నీ పాదపంకజ యుగళమును
(నేను) ఎట్లు చూడగలను?
నమస్కరింప నుత్సహించు దేవతాసమూహము
తమ స్వర్ణమాణిక్య కిరీటములతో
నన్నుగప్పుచున్నది.

---

శ్రీ వాణీ ప్రసన్నా భవతు

శ్లో॥ త్వమేకో లోకానాం పరమఫలదో దివ్యపదవీం
వహంత స్త్వన్మూలాం పునరపి భజంతే హరిముఖాః
కియద్వా దాక్షిణ్యం తవ శివ! మదాశా చ కియతీ?
కదా వా మద్రక్షాం వహసి కరుణాపూరిత దృశా

అన్వయమ్:-

హే శివః
లోకానాం-పరమ ఫలదః-త్వం-ఏకః
త్వన్మూలాం - దివ్యపదవీం వహంతః హరిముఖాః-
పునరపి భజంతే
తవ దాక్షిణ్యం - కియత్ వా!
మదాశాచ - కియతీ?
కరుణాపూరిత దృశా - మద్రక్షాం - కదా - వా - వహసి

---

భావము:-

ఓ పరమేశ్వరా!
లోకమునకు అత్యుత్తమ ఫలమునిచ్చువాడవు నీవొక్కడవే.
నీ మూలముగా నున్నతపదవులను వహించుచున్న ఇంద్రాదులు
మరల నిన్ను పూజించుచున్నారు.
నీసామర్థ్యమెంతటిదో గదా!
నాయాశ యెంతటిది? (స్వల్పమైనది)
కరుణాపూరిత దృష్టితో-నన్ను రక్షించుటకు-ఎప్పుడు వహింతువోగదా

---

శ్రీ వాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ దురాశా భూయిష్ఠే, దురధిపగృహద్వార ఘటకే,
దురంతే సంసారే, దురితనిలయే, దుఃఖజనకే
మదాయాసం-కిం-న వ్యపనయసి? కస్యోపకృతయే?
వదేయం-ప్రీతిశ్చేత్తవ-శివ! కృతార్థాః ఖలు వయమపి

అన్వయమ్:-

హే శివః
దురాశాభూయిష్ఠే
దురధిప గృహద్వార ఘటకే-
దురితనిలయే దుఃఖజనకే
దురంతే సంసారే
మత్+ఆయాసం-కిం-న-వ్యపనయసిః
ఇయం కస్య ఉపకృతయేః వదః
తవ-ప్రీతిః చేత్ వయమ్+అపి కృతార్థాః ఖలుః

---

భావము:-

ఓ శంకరాః దురాశతోఁ గూడుకొన్నదియు
దుష్టభూపాలభవనద్వారములయందుఁ జేర్చునదియు
పాపములకు నెలవైనదియు దుఃఖమును గల్గించునదియు
అగు అంతులేని సంసారమునందలి
నాకష్టము నెందులకు పోగొట్టకున్నావుః
ఇయ్యది యెవ్వరికి సహాయమొనరించుటకోః చెప్పుము
(నీకు) ప్రీతికలదేని మేముఁగూడా ధన్యులముగదాః

---

శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ సదా మోహాటవ్యాం చరతి యువతీనాం కుచగిరౌ
నట త్యాశాశాఖా స్వటతి ఝుడితి స్వైరమభితః
కపాలిన్! భిక్షో! మే హృదయకపి మత్యంతచపలం
దృఢం భక్త్యా బద్ధ్వా శివ! భవదధీనం కురు విభో!

అన్వయమ్:- హే కపాలిన్:-భిక్షో!

సదా మోహాటవ్యాం - చరతి,
యువతీనాం - కుచగిరౌ - నటతి।
ఆశాశాఖాసు - అటతి।
స్వైరమభితః - ఝుడితి।
హే విభో: శివః
అత్యంత చపలం - మే - హృదయకపిం
దృఢం - భక్త్యా - బద్ధ్వా
భవదధీనం - కురు

---

భావము:-

ఓ కపాలీ! ఆదిభిక్షూ!
ఎల్లప్పుడు మోహాటవియందు సంచరించుచున్నది.
జవరాండ్ర చనుకొండలపై నాట్య మొనరించుచున్నది.
కోరికల కొమ్మలపైఁ దిరుగాడుచున్నది,
యథేచ్ఛగ విహరించుచున్నది.
ఓ స్వామీ! శంకరా!
మిక్కిలి చంచలమైన నామనస్సనెడి మర్కటమును
దృఢమైన భక్తితో (భక్తిపాశముతో) బంధించి
నీస్వాధీనము జేసికొనుము

---

శ్రీ వాణీ ప్రసన్నాఽస్తు

శ్లో॥ ధృతి స్తంభాధారాం దృఢగుణనిబద్ధాం సగమనాం
విచిత్రాం పద్మాఢ్యాం ప్రతిదివస సన్మార్గఘటితామ్
స్మరారే మచ్చేతస్స్ఫుట పటకుటీం ప్రాప్య విశదాం
జయ స్వామిన్! శక్త్యాసహ శివగణైస్సేవిత! విభో!

అన్వయమ్:- హేస్మరారే!
ధృతి స్తంభాధారాం
దృఢగుణ నిబద్ధాం
సగమనాం-విచిత్రాం
పద్మాఢ్యాం
ప్రతిదివస సన్మార్గ ఘటితాం విశదాం
మచ్చేతస్స్ఫుటకుటీం
శివగణైః సేవితః విభో!
శక్త్యా సహ ప్రాప్య
స్వామిన్-జయ

---

భావము:- ఓ మదనారీ!
ధైర్యమను స్తంభము నాధారముగా గలదియు
గట్టి తాళ్ళతోఁ గట్టఁబడినదియు
సంచరించునట్టిదియు ఆశ్చర్యకరమైనదియు
పద్మములతో సంపన్నమైనట్టిదియు
ప్రతిదినమును సత్పథమును సమకూర్చునట్టిదియు
స్వచ్ఛమైనట్టిదియునగు
నా హృదయమను స్పష్టమగు గుడారమును
శివగణములతో సేవింపఁబడువాఁడా! ఓ ప్రభూ!
పార్వతీదేవితో గూడ పొంది
స్వామీ! విజయమును బొందుము.

---

**శ్రీవాణీ ప్రసన్నాభవతు**

శ్లో॥ ప్రలోభాద్యై-రర్థాహరణ పరతంత్రో-ధనిగృహే
ప్రవేశోద్యుక్త-స్సన్, భ్రమతిబహుధా తస్కరపతే!
ఇమం చేతశ్చోరం, కథమిహ సహే, శంకర! విభో!
తవాధీనం కృత్వా, మయి నిరపరాధే కురు కృపామ్॥

అన్వయస్;-

హే తస్కరపతే!
ప్రలోభాద్యైః- అర్థాహరణ పరతంత్రః (చేతశ్చోరః)
ధనిగృహే ప్రవేశోద్యుక్తః సన్-
బహుధా-భ్రమతి॥
హే శంకర! ఇమం చేతశ్చోరం
ఇహ కథం సహే?
హే విభో! తవాధీనం కృత్వా
నిరపరాధే-మయి కృపాం కురు॥

---

భావము:-

ఓ చోరనాయకా!
అత్యాశచేత ధనాపహరణాసక్తుడై మనశ్చోరుడు
ధనవంతుని యింటిలోనికి జొరబాఱుటకై
అనేకవిధములుగ తిరుగుచున్నాడు!
ఓ శంకరా! ఈ చిత్తచోరుని
ఇచ్చట నేనెట్లు సహింపగలను?
ఓ ప్రభూ! (వానిని) నీస్వాధీనము జేసికొని
నిరపరాధినైన నాయందు దయను వహింపుము

---

శ్లో॥ కరోమి త్వత్పూజాం-సపది సుఖదో మే భవ-విభో!
విధిత్వం-విష్ణుత్వం-దిశసి ఖలు-తస్యాః ఫలమితి
పునశ్చ-త్వాం ద్రష్టుం దివి భువి వహన్ పక్షిమృగతా
మదృష్ట్వా-తత్ఖేదం కథమిహ సహే-శంకర విభో!

అన్వయమ్:-

హే శంకరవిభో! త్వత్+పూజాం కరోమి
మే-సపది సుఖదః-భవ
తస్యాః-విధిత్వం-విష్ణుత్వం ఫలం ఇతి-దిశసి ఖలు
పునః-త్వాం ద్రష్టుం-దివి భువి-
పక్షిమృగతాం-వహన్-అదృష్ట్వా
తత్ ఖేదం-ఇహ-కథం-సహే?

---

భావము:

ఓ శంకరప్రభూ! నీపూజలనొనరించు చున్నాను.
నాకు-మోక్ష సుఖమును గూర్చువాడవు-గమ్ము.
ఆ పూజకు బ్రహ్మత్వమో విష్ణుత్వమో ఫలమని-యిచ్చెదవుగదా
(అట్టియెడ) మరల-నిన్ను గాంచుటకు-గగనభూతలములందు
పక్షిమృగత్వములను ధరించువాడనై-(నిన్ను) గానక
ఆ దుఃఖమును నిచ్చట నెట్లు సహింతును?
(పరమశివుని శిరమును గొలచుటకు-బ్రహ్మ హంసరూపముదాల్చెనని
పరమేశ్వరుని పాదమును దర్శించుటకు విష్ణువు వరాహత్వమును
వహించె ననుట పురాణ ప్రసిద్ధము.)

---

శ్లో॥ కదా వా-కైలాసే-కనకమణిసౌధే-సహగణై
ర్వసన్-శంభోరగ్రే స్ఫుట ఘటిత మూర్ధాంజలిపుటః
"విభో! సాంబ! స్వామిన్! పరమశివ! పాహీతి"
నిగదన్
విధాతౄణాం కల్పాన్- క్షణమివ వినేష్యామి-సుఖతః

అన్వయమ్:- కైలాసే-కనకమణి సౌధే-
గణైః-సహవసన్
శంభోః+అగ్రే-స్ఫుటఘటితమూర్ధాంజలి పుటః
"హే విభో! హేసాంబ! హేస్వామిన్! హేపరమశివ!
పాహి+ఇతి-నిగదన్
విధాతౄణామ్ కల్పాన్ క్షణమ్+ఇవ సుఖతః
కదా వా వినేష్యామి?

---

భావము:-

కైలాసపర్వతమునందు-సువర్ణమణిమయ సౌధమునందు
(ప్రమథ) గణములతో వసించుచు-
పరమేశ్వరుని ముందు-శిరముపై చక్కగా కూర్చబడిన
నమస్కారమును గలవాడనై
"ఓ ప్రభూ! సాంబా! స్వామీ! పరమేశ్వరా! రక్షింపుము"
అని పల్కువాడనై
బ్రహ్మకల్పములు-క్షణమువలె-సుఖినై
యెప్పుడు గడపగలనోగదా?

---

### శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ స్తవై-ర్బ్రహ్మాదీనాం,జయజయ వచోభి ర్నియమినాం,
గణానాం కేళీభి, ర్మదకల మహోక్షస్య కకుది
స్థితం నీలగ్రీవం త్రిణయన-ముమాశ్లిష్టవపుషం
కదా-త్వాం-పశ్యేయం-కరధృతమృగం-
ఖండపరశుమ్॥

అన్వయమ్:-

బ్రహ్మాదీనాం- స్తవైః
నియమినాం జయజయ వచోభిః
గణానాం కేళీభిః
మదకల మహోక్షస్య కకుదిస్థితం
ఉ ష్ట వపుషం
కరధృతమృగం ఖండపరశుం
నీలకంఠం-త్రిణయనం
త్వాం కదా పశ్యేయమ్?

---

భావము:-

బ్రహ్మదుల స్తోత్రములతో
మునుల జయజయ నినాదములతో
ప్రమథగణముల క్రీడలతో
మదించిన మహావృషభముయొక్క మూపున ఉన్నట్టియు
గౌరీదేవిచేఁగౌగిలించు కొనఁబడిన దేహమును గల్గినట్టియు
చేతదాల్పఁబడిన జింకనుగల్గినట్టియు, గండ్రగొడ్డలిగల్గినట్టియు
నీలకంఠుఁడును ముక్కంటియును అగు
నిన్ను ఎప్పుడు చూడగల్గుదునోగదా!

---

శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ కదా-వా-త్వాం దృష్ట్వా-గిరిశ!, తవ భవ్యాంఘ్రి యుగళం
గృహీత్వా హస్తాభ్యాం, శిరసి న-యనే-వక్షసివహన్
సమాశ్లిష్యాఘ్రాయ-స్ఫుటజలజగంధాన్ పరిమళా,
నలభ్యాం బ్రహ్మాద్యైర్ముద మనుభవిష్యామి-హృదయే

అన్వయమ్:-

హే గిరిశ! త్వాం దృష్ట్వా
తవ భవ్యాంఘ్రియుగళం- హస్తాభ్యాం గృహీత్వా
శిరసి-నయనే-వక్షసివహన్-
సమాశ్లిష్య
స్ఫుటజలజగంధాన్ పరిమళాన్
ఆఘ్రాయ
బ్రహ్మాద్యైః -అలభ్యాం ముదం
హృదయే కదా వా అనుభవిష్యామి॥

---

భావము:-

ఓ కైలాసనాథా! నిన్ను దర్శించి
నీ దివ్యపాదద్వయమును చేతులతో గైకొని
శిరస్సునందు-కన్నులయందు వక్షమునందు వహించిన వాడనై
కౌగిలించుకొని
మిక్కిలి వికసించిన పద్మ సౌరభమును పరిమళమును
మూర్కొని
బ్రహ్మాదులకుగూడ పొందశక్యముగాని యానందమును
నా హృదయము నందెప్పుడు అనుభవింప గలనోగదా!

---

శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ కరస్థే హేమాద్రౌ, గిరిశ! నికటస్థే ధనపతౌ,
గృహస్థే స్వర్భూజామరసురభి చింతామణిగణే
శిరస్థే శీతాంశౌ, చరణయుగళస్థేఽఖిల శుభే,
కమర్థం దాస్యేఽహం, భవతు భవదర్థం-మమ మనః

**అన్వయమ్:-**

హే గిరిశ!

హేమాద్రౌ (తవ) కరస్థే (సతి)

ధనపతౌ (తవ) నికటస్థే (సతి)

స్వర్భూజ+అమరసురభి-చింతామణిగణే గృహస్థే (సతి)

శీతాంశౌ శిరస్థే (సతి)

అఖిలశుభే చరణయుగళస్థే (సతి)

అహం కమర్థం దాస్యే?

మమ మనః-భవదర్థం భవతు॥

---

**పదము:-**

ఓ కైలాసనాథా!

బంగారుకొండ (నీ) చేతిలో

కుబేరుడు (నీ) దగర

కల్పవృక్ష కామధేను చింతామణిగణము (నీ) ఇంటియందును

చంద్రుడు (నీ) తలమీదను ఉండగా

సకల శుభములు (నీ) పాదముల ఇంటయందుండగా

నేను ఏ పదార్థము సర్పింప గలను,

నాయొక్క మనస్సు-నీకై యుండవిమ్ము

---

శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ సారూప్యం-తవపూజనే, శివ!-"మహాదేవేతిసంకీర్తనే
సామీప్యం, శివభక్తి ధుర్యజనతా సాంగత్య
సంభాషణే,
సాలోక్యంచ చరాచరాత్మక తనుధ్యానే-భవానీపతే!
సాయుజ్యం, మమ సిద్ధ మత్ర భవతి-స్వామిన్
కృతార్థోఽస్మ్యహమ్

అన్వయమ్;- హే శివ! భవానీపతే!

తవ పూజనే-సారూప్యం

"మహాదేవ"+ఇతి సంకీర్తనే-సామీప్యం

శివభక్తిధుర్యజనతాసాంగత్య సంభాషణే-సాలోక్యం

చరాచరాత్మక తనుధ్యానే-సాయుజ్యం

అత్ర మమ సిద్ధం భవతి!

హే స్వామిన్! అహమ్-కృతార్థః అస్మి!॥

భావము: ఓ పరమేశ్వరా! పార్వతీపతీ!

నీ పూజ గావించుటయందు సారూప్యమును

''మహాదేవ'' యని స్తుతించుటయందు-సామీప్యమును

శివభక్తిధురంధులగు జనసమూహసాంగత్య సంభాషణమునందు
సాలోక్యమును

జంగమస్థావరాత్మకమగు నీరూపమును ధ్యానించుటయందు
సాయుజ్యమును

ఇచ్చుటనే నాకు సిద్ధమగుచున్నది.

ఓ స్వామీ! నేను కృతార్థుడనైతివి

శ్లో॥ త్వ-త్పాదాంబుజ మర్చయామి, పరమం-త్వాం-
చింతయామ్యన్వహం
త్వా మీశం శరణం వ్రజామి, వచసా త్వామేవ
యాచే, విభో!
వీక్షాం-మే దిశ-చాక్షుషీం-సకరుణాం, దివ్యైశ్చిరం
ప్రార్థితాం
శంభో! లోకగురో! మదీయ మనస-స్సౌఖ్యోపదేశం-
కురు॥

అన్వయమ్:- హే విభో! త్వత్ పాదాంబుజం అర్చయామి।
పరమం త్వాం-అన్వహం-చింతయామి
ఈశం త్వాం శరణం వ్రజామి।
వచసా త్వామేవ యాచే।
హే శంభో! దివ్యైః చిరం ప్రార్థితాం
సకరుణాం చాక్షుషీం వీక్షాం
మే దిశ (కురు)
హే లోకగురో! మదీయ మనసః సౌఖ్యోపదేశం కురు।

---

భావము:-

ఓ స్వామీ! నీ పాదపద్మముల కొలుచుచున్నాను
పరమాత్ముడవైన నిన్ను నెల్లప్పుడు స్మరించుచున్నాను
ఈశ్వరుడవైన నిన్ను శరణు గోరుచున్నాను
వాక్కుచే నిన్నే యాచించుచున్నాను
ఓ శంకరా! దేవతలచే నెల్లప్పుడు వేడుకొనబడు
నీ కృపాకటాక్ష వీక్షణములను
నాపైన ప్రసరింపజేయుము
ఓ లోకేశ్వరా! నామనస్సునకు సౌఖ్యోపదేశమును గావింపుము.

శ్లో॥ వస్త్రోద్ధూతవిధౌ-సహస్రకరతా, పుష్పార్చనే
విష్ణుతా,
గంధే గంధవహాత్మ తాన్నపచనే బర్హిర్ముఖాధ్యక్షతా,
పాత్రే కాంచనగర్భ తాస్తి మయి చేద్బాలేందు
చూడామణే!
శుశ్రూషాం కరవాణి-తే పశుపతే! స్వామిన్!
త్రిలోకీగురో!

అన్వయమ్:- హే బాలేందు చూడామణే! పశుపతే! త్రిలోకీగురో!
స్వామిన్! వస్త్ర+ఉద్ధూతవిధౌ-సహస్రకరతా
పుష్పార్చనే-విష్ణుతా
గంధే-గంధవహాత్మతా
అన్నపచనే-బర్హిర్ముఖ+అధ్యక్షతా
పాత్రే-కాంచనగర్భతా
మయి అస్తి చేత్, తే శుశ్రూషాం కరవాణి.

---

భావము:-
ఓ బాలచంద్ర చూడామణీ! పశుపతీ! త్రిభువనేశా!
స్వామీ! వస్త్రాలంకరణ విధియందు-సూర్యత్వమును
(సహస్రకరత్వము)
పుష్పపూజనమునందు-విష్ణుత్వమును (సర్వవ్యాపకత్వమును)
గంధసమర్పణయందు-వాయుత్వమును
అన్నమును పక్వమొనరించుటయందు దేవేంద్రత్వమును
పాత్రశుద్ధియందు-బ్రహ్మత్వమును
నాయందు గలిగెనేని, నీసేవ చేయగలను.

---

శ్లో॥ నాలం వా పరమోపకారకమిదం త్వేకం పశూనాం
పతే!
పశ్యన్ కుక్షిగ న్ చరాచరగణాన్ బాహ్యస్థితాన్
రక్షితమ్
సర్వామర్త్య పలాయనౌషధ మతిజ్వాలాకరం భీకరం
నిక్షిప్తం గరళం గళే-నగళితం-నోద్గీర్ణమేవ త్వయా॥

అన్వయమ్:- హే పశూనాం పతే!

కుక్షిగతాన్-బాహ్యస్థితాన్

చరాచరగణాన్ - రక్షితుమ్

సర్వామర్త్య పలాయనౌషధం

అతిజ్వాలాకరం-భీకరం

గళే-నిక్షిప్తం-గరళం

త్వయా-న-గళితం-న-ఉద్గీర్ణమేవ

పరమోపకారకం-ఇదం-తు-ఏకం-న-అలం-వా?

---

భావము:- ఓ పశుపతీ!

నీకడుపున నున్నట్టియు-వెలుపల నున్నట్టియు

చరాచర జీవకోటిని-కాపాడుటకై

సర్వదేవతలను పరిగెత్తింప జేయునట్టి యౌషధమును

మిక్కిలి జ్వాలలతో గూడినట్టిదియు-భయంకరమైనట్టిదియు

అగు

కంఠమునందుంచబడిన విషము

నీచేత-గ్రక్కఁబడలేదు-మ్రింగబడలేదుగదా!

నీవితరులకు మేలొనరించుటకు-ఇయ్యది యొక్కటిచాలదా?

శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ జ్వాలోగ్ర-స్సకలామరాతి భయదః క్ష్వేళః, కథం-
వా-త్వయా
దృష్టః, కించ-కరే-ధృతః, కరతలే కిం పక్వజంబూ
ఫలమ్,
జిహ్వాయాం-నిహితశ్చ-సిద్ధఘుటికా వా, కంఠదేశే భృతః
కిం తే-నీలమణిర్విభూషణమయం, శంభో!
మహాత్మన్ వద॥

అన్వయమ్:- మహాత్మన్! శంభో! వద
జ్వాల+ఉగ్రః, సకల+అమర+అరాతి భయదః-
క్ష్వేళః
త్వయా కథం వా దృష్టః?
(త్వయా) కరే కించ ధృతః?
(త్వయా) కరతలే (ధృతః), పక్వజంబూఫలం కిమ్?
సిద్ధఘుటికా వా (త్వయా) జిహ్వాయాం చ నిహితః?
తే అయం నీలమణిర్విభూషణం కిమ్?
(త్వయా) కంఠదేశే ధృతః॥

---

భావము: మహాత్మా! శంకరా! చెప్పుము.
అగ్నిజ్వాలలతో భీకరమును-సమస్త రాక్షసులకు భయంకరమును
అగు కాలకూట విషము
నీ చేత నెట్లు చూడఁబడినది?
నీచేతి యందెట్లు దాల్పఁబడినది?
నీ యరచేతియందు ధరింపఁబడినది. మాగిన నేరేడుపండా? ఏమి?
సిద్ధుఁడొసంగిన మాత్రయా? ఏమి? నీచేత నాలుకపై నుంచుకొనఁబడినది
నీకు అది నీలమణి భూషణమా? యేమి?
నీచేత కంఠసీమయందు వహింపఁబడినది.

---

శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ నాలం-వా-సకృదేవ-దేవ! భవతస్సేవా నతిర్వా-నుతిః
పూజావా, స్మరణం, కథాశ్రవణ మప్యాలోకనం
మాదృశాం
స్వామి! న్నస్థిర దేవతానుసరణాయాసేన-కిం-లభ్యతే?
కావా, ముక్తి-రితః-కుతో-భవతి, చేత్కిం ప్రార్థనీయం
తదా॥

అన్వయమ్.- హే దేవ! మాదృశాం
భవతః సకృత్+ఏవ సేవా నతిః వా
నుతిః వా
పూజా వా
స్మరణం కథాశ్రవణం ఆలోకనం అపి న అలం వా?
ఇతః-ముక్తిః కుతః భవతి?
(అస్తి) చేత్ తదా కిం ప్రార్థనీయమ్?
స్వామిన్! అస్థిరదేవతానుసరణాయాసేన-
కిం-లభ్యతే?

భావము:- ఓ దేవా! మావంటి వారికి
నీకు ఒక్కమారు నమస్కరించుట గాని
(నిన్ను) కొనియాడుటగానీ
(నిన్ను) పూజించుటగానీ
ధ్యానించుట, కథనాలకించుట-దర్శించుట-గూడా చాలదా?
ఇంతకంటె మోక్షమెచ్చట నున్నది?
ఉన్నచో అప్పుడేమి ప్రార్థింపదగినది?
ఓస్వామి! నిలుకడలేని దేవతల ననుసరించు ప్రయాసచేత
ఏమి లభించును?

## శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ కిం బ్రూమ స్తవ సాహసం, పశుపతే! కస్యాస్తి-శంభో! భవ
ద్ధైర్యం చేదృశ, మాత్మనస్థ్సితి-రియం చాన్యైః కథం లభ్యతే!
భ్రశ్యద్దేవగణం - త్రసన్మునిగణం - నశ్యత్ప్రపంచం లయం
పశ్యన్, నిర్భయ-ఏక ఏవ విహరత్యానంద-సాంద్రో భవాన్॥

అన్వయమ్:- హే శంభో!

భ్రశ్యత్ + దేవగణం
త్రసత్ + మునిగణం
నశ్యత్ + ప్రపంచం లయం పశ్యన్
భవాన్ ఏకః ఏవ-ఆనందసాంద్రః విహరతి॥
హే పశుపతే! తవ సాహసం కిం బ్రూమః
ఈదృశం భవత్ధైర్యం కస్య అస్తి?
ఇయం ఆత్మనః స్థితిః చ అన్యైః కథం లభ్యతే॥

---

భావము:- ఓ శంకరా! నశించుచున్న దేవగణమును
బెదరిపోవుచున్న ముని సముదాయమును
అంతరించుచున్న ప్రపంచమునుగల ప్రళయమును గాంచుచు
నీవొక్కడవే-సంతోష భరితుడవై-విహరించుచున్నావు
ఓ పశుపతీ! నీ పరాక్రమము నేమని చెప్పవచ్చును?
ఇటువంటి నీధైర్య మెవ్వరికున్నది?
ఇట్టి మనస్థైర్య-మితరులకెట్లలభించును!

---

శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ యోగక్షేమధురంధరస్య, సకలశ్రేయః ప్రదోద్యోగినో
దృష్టాదృష్ట మతోపదేశకృతినో, బాహ్యాంతరవ్యాపినః,
సర్వజ్ఞస్య,దయాకరస్య-భవతః కిం వేదితవ్యం మయా
శంభో! త్వం- 'పరమాంతరంగ 'ఇతి-మే-చిత్తే-స్మరా,
మ్యన్వహమ్॥

**అన్వయమ్:-** హే శంభో! యోగక్షేమధురంధరస్య
సకలశ్రేయః ప్రద+ఉద్యోగినః
దృష్ట+అదృష్టమత+ఉపదేశ కృతినః
బాహ్య+అభ్యంతర వ్యాపినః
సర్వజ్ఞస్య దయాకరస్య భవతః
మయా వేదితవ్యం కిమ్?
మే త్వం అన్వహం పరమాంతరంగః ఇతి
చిత్తే స్మరామి॥

---

**భావము:-** ఓ శంకరా! యోగక్షేమములను వహించువాడవును
సకల శుభములను సమకూర్చు పూనికనుగలవాడవును
గోచరాగోచర విషయముల నుపదేశించుటయందు సమర్థుడవును
వెలుపలలోపల వ్యాపించినట్టి వాడవును
సర్వజ్ఞుడవును కరుణాకరుడవును అగు నీకు
నాచేత దెలుపదగినదేమున్నది?
"నాకు నీవెల్లప్పుడును పరమాప్తుడవు" అని
హృదయమునందు ధ్యానించుచున్నాను.

---

శ్రీవాణీ ప్రసన్నా భవతు

శ్లో॥ భక్తో-భక్తిగుణావృతే, ముదమృతాపూర్ణే-ప్రసన్నే మనః
కుంభే సాంబ! తవాంఘ్రి పల్లవయుగం సంస్థాప్య-సంవిత్ఫలమ్
సత్త్వం-మంత్రముదీరయన్,-నిజశరీరగారశుద్ధిం-వహన్,
పుణ్యాహం ప్రకటీకరోమి, రుచిరం, కల్యాణమాపాదయన్

అన్వయమ్:- హే సాంబ!

భక్తః-నిజశరీర+అగారశుద్ధిం వహన్
రుచిరం-కల్యాణమాపాదయన్
భక్తిగుణావృతే-ముదమృతపూర్ణే-
ప్రసన్నే-మనః కుంభే
తవ+అంఘ్రిపల్లవయుగం-సంవిత్ఫలం సంస్థాప్య
సత్త్వం మంత్రం ఉదీరయన్
పుణ్యాహం-ప్రకటీకరోమి॥

---

భావము: ఓ సాంబశివా!

భక్తుఁడగు నేను నా దేహమను ఇంటిని శుభ్రపఱచుటను వహించువాఁడనై
తేజస్వంతమగు శుభమును గూర్పందలంచి
భక్తి తంతువులతో చుట్టఁబడినట్టిదియు-ఆనందామృత పూర్ణమును-
ప్రసన్నమగు హృదయ కలశమునందు
నీపాదపల్లవయుగమను-బుద్ధిఫలమును ఉంచి
సత్త్వగుణప్రధానమగు మంత్రము నుచ్చరించువాఁడనై
పుణ్యాహమును వెల్లడించుచున్నాను.

---

## శ్రీవాణీ ప్రసన్నాంవతు

శ్లో॥ ఆమ్నాయాంబుధి, మాదరేణ-సుమనస్సంఘా,

సస్సముద్యన్మనో

మంథానం-దృఢభక్తి రజ్జుసహితం-కృత్వా-మథిత్వా, తతః

సోమంకల్పతరుం. సుపర్వసురభిం చింతామణిం ధీమతాం

నిత్యానంద సుధాం నిరంతర రమాసౌభాగ్య మాతన్వతే।

అన్వయమ్:- సుమనస్సంఘాః ఆదరేణ ఆమ్నాయ+అంబుధిం

సముద్యత్+మనో మంథానం

దృఢభక్తిరజ్జుసహితం కృత్వామథిత్వా

తతః సోమం-కల్పతరుం-సుపర్వసురభిం-చింతామణిం

ధీమతాం-నిత్యానందసుధాం

నిరంతర రమాసౌభాగ్యం-ఆతన్వతే॥

---

భావము:- (పండిత బృందములు) దేవతాసంఘములు-

ఆదరముతో-వేదసాగరమును

మిక్కిలిప్రకాశించు మనస్సను కవ్వమును

దృఢమైన భక్తియను త్రాడుగలదానిగా-జేసికొని-చిలికి

పిమ్మట చంద్రుని కల్పవృక్షమును దివ్యలకామధేనువు - చింతామణిని

జ్ఞానులకు నిరంతరమానందమునుగల్గించు నమృతమును

నిత్యలక్ష్మీసౌభాగ్యమును వెల్లడించుచున్నవి.

---

శ్రీవాణీ ప్రసన్నా భవతు

శ్లో॥ ప్రాక్పుణ్యాచల మార్గదర్శిత సుధామూర్తిః,
ప్రసన్న-శ్శివ
స్సోమ-స్సద్గుణసేవితో-మృగధరః, పూర్ణ- స్తమో
మోచకః
చేతః పుష్కరలక్షితో భవతిచే, దానంద పాథోనిధిః
ప్రాగల్భ్యేన విజృంభతే, సుమనసాం వృత్తి-స్తదా
జాయతే

అన్వయమ్:- ప్రాక్పుణ్య+అచలమార్గదర్శిత సుధామూర్తిః
ప్రసన్నః-సద్గుణసేవితః-మృగధరః
పూర్ణః తమోమోచకః
సోమః శివః
చేతః పుష్కరలక్షితః భవతి చేత్
ఆనందపాథోనిధిః-ప్రాగల్భ్యేన విజృంభతే॥
తదా సుమనసాం వృత్తిః జాయతే॥

---

భావము:--

పూర్వపుణ్యమను కొండదారిలో దర్శనమిచ్చు నమృతస్వరూపుడును
ప్రసన్నుడును సత్పురుషులచే సేవింపబడువాడును సారంగధరుడును
పూర్ణుడును (అజ్ఞానమను) చీకటిని బోగొట్టువాడును
ఉమాసహితుడగు పరమశివుడు
హృదయాకాశమునందు గోచరించుచున్నచో
సంతోషసముద్రము మిక్కిలి గొప్పగా మప్పొంగును
అప్పుడు దివ్యమగు మనఃప్రవృత్తి గల్గును.

---

## శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ ధర్మో-మే చతురంఘ్రిక-స్సుచరితః,పాపం-వినాశం గతం
కామక్రోధమదాదయో-విగళితాః, కాల-స్సుఖా విష్కృతాః,
జ్ఞానానంత్యమహౌషధి-స్సుఫలితా, కైవల్యనాథే సదా
మాన్యే-మానసపుండరీక నగరే రాజావతంసే-స్థితే॥

అన్వయమ్:- కైవల్యనాథే రాజావతంసే
సదా మే మాన్యేమానస పుండరీకనగరే స్థితే (సతి)
ధర్మః చతురంఘ్రికః సుచరితః
పాపం వినాశం గతం
కామక్రోధమదాదయః విగళితాః
కాలః-సుఖ+ఆవిష్కృతః
జ్ఞానాంత్యమహౌషధిః సుఫలితాః

---

భావము:-

మోక్షాధిపతియగు రాజశేఖరుడు (శివుడు)
సదా నాయొక్క గౌరవాస్పదమైన హృదయారవిందమునందుండగ
ధర్మము నాల్గుపాదములు గలది-మంచిచరిత్రగలది
పాపము-నాశనమును బొందినది
కామక్రోధమదాదులు రాలిపోయినవి
కాలము సుఖముతో నొప్పునది
అనంతజ్ఞానమను మహౌషధి సత్ఫలితములనిచ్చునట్టిదిగా నొప్పుచుండును

---

శ్రీ వాణీ ప్రసన్నా భవతు

శ్లో॥ ధీయంత్రేణ వచోఘటేన, కవితాకుల్యోపకుల్యాక్రమై
రానీతైశ్చ, సదాశివస్య చరితాంభోరాశి, దివ్యామృతైః
హృత్కేదారయుతాశ్చ, భక్తికలమా స్సాఫల్య
మ్మాతన్వతే,
దుర్భిక్షా-న్మమసేవకస్య-భగవన్ విశ్వేశ! భీతిః కుతః॥

అన్వయమ్ - హే భగవన్! విశ్వేశ!
ధీయంత్రేణ వచోఘటేన
కవితాకుల్య+ఉపకుల్యాక్రమైః ఆనీతైః చ
సదాశివస్యచరిత+అంభోరాశి దివ్యామృతైః
హృత్కేదారయుతాః చ
భక్తికలమాః సాఫల్యం ఆతన్వతే
సేవకస్యమమ-దుర్భిక్షాత్-భీతిః కుతః?

---

భావము:- ఓ స్వామీ! విశ్వేశ్వరా!
బుద్ధియను యంత్రముతో-వాక్కను ఘటముతో
కవిత్వమను కాల్వల పిల్లకాల్వల రూపమున తేబడునట్టియు
సర్వేశ్వరుని చరిత్రమను సముద్రమునందు దివ్యజలంబులచే
హృదయమను పంటపొలములతో గూడినట్టిదియు
భక్తియను వరిపైరులు. సఫలత్వమును తెలుపుచున్నవి
దాసుడనైన నాకు కఱవువలన భయమెక్కడిది?

---

శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ పాపోత్పాత విమోచనాయ, రుచియరైశ్వర్యాయ,
మృత్యుంజయ
స్తోత్ర-ధ్యాన నతి-ప్రదక్షిణ-సపర్యా లోక-నాకర్ణనే.
జిహ్వా-చిత్తశిరోఽంఘ్రి హస్త నయన-శ్రోత్రైః, రహం
ప్రార్థితః
మా-మాజ్ఞాపయ-తన్నిరూపయ-ముహుర్మామేవ
మామేవ చ

అన్వయమ్:- హే మృత్యుంజయ
అహం-పాప+ఉత్పాతవిమోచనాయ
రుచిర+ఐశ్వర్యాయ
స్తోత్ర-ధ్యాన-నతి-ప్రదక్షిణ-సపర్య+ఆలోకన+ఆకర్ణనే
జిహ్వా-చిత్త-శిరః+అంఘ్రి-హస్త-నయన-శ్రోత్రైః
ముహుః "మామేవ-మామేవ, త్వాం చ"
తన్నిరూపయ ఆజ్ఞాపయ (ఇతి) ప్రార్థితః॥

---

భావము:- ఓ మృత్యుంజయా!
నేను-పాపారిష్టములనుండి విముక్తి నొందుటకై
తేజస్సంపదను పొందుటకై
నీ స్తుతి-స్మరణ-నమస్కార-ప్రదక్షిణ-పూజన-వీక్షణ-శ్రవణములందు
(నా) నాలుక-మనస్సు-శిరస్సు-కాళ్ళు-చేతులు-కన్నులు-చెవులచేత
మాటిమాటికి "నన్నే నన్నే-నన్నుగూడ
దానిని నిరూపించుట కొఱకు ఆజ్ఞాపింపుమని
ప్రార్థింపబడితిని."

---

శ్రీవాణీ ప్రసన్నాంబతు

శ్లో॥ *గాంభీర్యం-పరిఖాపదం, ఘనధృతిః-ప్రాకార,*
*ఉద్యద్గుణ*
*స్తోమ శ్చాప్తబలం, ఘనేంద్రియచయో*
*ద్వారాణి దేహేస్థితః*
*విద్యావస్తు సమృద్ధి, రిత్యఖిల సామగ్రీసమేతే, సదా*
*దుర్గాతిప్రియ! దేవ!-మామక-మనోదుర్గే,నివాసం కురు*

అన్వయమ్:, హే దుర్గాతిప్రియ! దేవ:
గాంభీర్యం-పరిఖాపదం
ఘనధృతిః-ప్రాకారః,
ఉద్యత్+గుణస్తోమః చ- ఆప్తబలం.
దేహేస్థితః ఘన+ఇంద్రియ చయః-ద్వారాణి
విద్యావస్తు-సమృద్ధిః, ఇతి అఖిలసామగ్రీ సమేతే
మామక మనోదుర్గే.
సదా నివాసం కురు

---

భావము:- ఓదుర్గాదేవీవల్లభా! స్వామీ!
గాంభీర్యము - అగడ్తగ,
మహాధైర్యము-కోటగోడగ,
వెలపిల్లు గుణసమూదాయము ఆప్తసైన్యముగ
దేహమునందున్న గొప్పయింద్రియ సమూహము -ద్వారములుగ
విజ్ఞాన పదార్థసంపద-యనునట్టి సకల వస్తువులతోగూడిన
నాయొక్క హృదయదుర్గమునందు
ఎల్లప్పుడును నివాసమొనరింపుము

---

శ్రీవాణి ప్రసన్నాభవతు

శ్లో॥ మాగచ్ఛ, స్త్వ-మిత-స్తతో, గిరిశ! భో!మయ్యేవ-
వాసం కురు
స్వామిన్! ఆదికిరాత!, మామక-మనఃకాంతార
సీమాంతరే
వర్తంతే-బహశో మృగా-మదజుషో మమాత్సర్య
మోహాదయ
స్తాన్ హత్వా, మృగయా వినోదరుచితాలాభం చ,
సంప్రాప్స్యసి॥

అన్వయమ్:- భో! గిరిశ! ఇతః-తతః-మాగచ్ఛ!
మయి+ఏవ-వాసం కురు
స్వామిన్! ఆదికిరాత! మామక-మనః కాంతార సీమాంతరే
మదజుషో మాత్సర్య మోహాదయః
బహుశో మృగాః-వర్తంతే॥
తాన్ హత్వా
మృగయావినోదరుచితా లాభం చ.
సంప్రాప్స్యసి

---

భావము:- ఓగిరీశా! ఇటునటుపోవలదు-
నాయందే-నివాసమొనరింపుము-
స్వామీ! ఆదిశబరా! నాహృదయారణ్య ప్రదేశమధ్యంబున
మదముతోఁగూడిన మాత్సర్య మోహాదులనెడి
పెక్కుజంతువులు సంచరించుచున్నవి.
వానినిఁజంపి
వేటయందలి యుల్లాసరుచిఫలితమును గూడ
పొందగలవు

**శ్రీవాణీ ప్రసన్నాభవతు**

శ్లో॥ కరలగ్నమృగః-కరీంద్ర భంగో
ఘనశార్దూల విఖండనోఽ స్తజంతుః
గిరిశో-విశదాకృతిశ్చ-చేతః
కుహరే-పంచముఖో-ఽస్తి.మే కుతోభీః?

[పంచముఖః గిరిశః అనుటవలన - ఈ శ్లోకము శివుని పరముగా
సింహపరముగా శ్లేషించుచున్నది]

అన్వయమ్:- కరలగ్నమృగః
కరీంద్రభంగః
ఘనశార్దూల విఖండనః
అ స్తజంతుః
విశదాకృతిః పంచముఖః
గిరిశః
మే చేతః కుహరే అస్తి
భీః కుతః

---

భావము:- హస్తమునందమరిన జింకఁగలవాడును
గజేంద్రుని (గజాసురుని) వధించినవాఁడును
మహావ్యాఘ్రమును (వ్యాఘ్రాసురుని) ఖండించిన వాఁడును
నశింపఁజేసిన జంతువులఁగలవాఁడును
స్వచ్ఛమైన రూపమును గలవాఁడును
అయిదు ముఖములను గలవాఁడును అగు
గిరీశుఁడు
నా హృదయమను గుహయందున్నాఁడు.
(నాకు) భయమెక్కడిది?

---

శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ ఛందశ్శాఖి శిఖాన్వితై, ర్ద్విజవరై-స్సంసేవితే-శాశ్వతే
సౌఖ్యాపాదిని-ఖేదభేదిని-సుధాసారైః ఫలై ర్దీపితే
చేతః పక్షిశిఖామణే! త్యజ-వృథాసంచార, మన్యైరలం
నిత్యం-శంకరపాదపద్మయుగళీ నీడే-విహారం కురు

అన్వయమ్:- హే చేతః పక్షిశిఖామణే! వృథా సంచారం త్యజ॥

ఛందః + శాఖిశిఖా + అన్వితైః
ద్విజవరైః సంసేవితే శాశ్వతే
సౌఖ్య + అపాదిని-ఖేదభేదిని
సుధాసారైః ఫలైః దీపితే
శంకర పాదపద్మ యుగళీ నీడే
నిత్యం విహారం కురు
అన్యైః అలమ్॥

---

భావము:-ఓమానస పక్షిరాజమా! పనికిరాని సంచారము విడిచిపెట్టుము
వేదవృక్షాగ్రములతోఁ గూడినదియు
బ్రాహ్మణోత్తములచే సేవింపఁబడునదియు (పక్షిశ్రేష్ఠ
ములతో నొప్పునదియు) స్థిరమైనదియు
సుఖములనుగూర్చునదియు-దుఃఖములను నివారించునదియు
అమృతసారములగు ఫలములతో నిలపిల్లునట్టిది
అగు శంభుని చరణకమల యుగళమను గూటియందు
ఎల్లప్పుడు విహారము సల్పుము
ఇతర సంచారము చాలును.

---

## శ్రీవాణీ ప్రసన్నాంవతు

శ్లో॥ ఆకీర్ణే, నఖరాజికాంతివిభవై, రుద్యత్సుధావైభవై,
రాధౌతేఽపి చ, పద్మరాగలలితే హంసవ్రజై, రాశ్రితే,
నిత్యం-భక్తివధూగణైశ్చ-రహసి-స్వేచ్ఛావిహారం కురు
స్థిత్వా-మానసరాజహంస!-గిరిజానాథాంఘ్రిసౌధాంతరే॥

అన్వయమ్:- హే మానసరాజహంస!

నఖరాజికాంతి విభవైః-ఆకీర్ణే
ఉద్యత్+సుధావైభవైః - ఆధౌతే అపి
పద్మరాగలలితే హంసవ్రజైః-ఆశ్రితే
గిరిజానాథాంఘ్రి సౌధాంతరే-స్థిత్వా
భక్తివధూగణైః చ నిత్యం రహసి
స్వేచ్ఛా విహారం కురు

---

భావము:-

ఓ మానసరాజ హంసమా!
గోటివరుసలకాంతి సంపదలతో వ్యాపించినట్టియు
ఉల్లసిల్లు అమృత వైభవముతో స్వచ్ఛమైనట్టిదియును
పద్మరాగమణులవలె మనోజ్ఞమైన పరమహంస గణములతో
నాశ్రయింపబడునదియు అగు
పార్వతీపతి పాదసౌధమధ్యభాగంబునందు నిలచి
భక్తియను కాంతాబృందముతోడ నెల్లప్పు డేకాంతమునందు
స్వేచ్ఛగా విహారమును గావింపుము.

---

## శ్రీవాణీ ప్రపన్నా భవతు

శ్లో॥ శంభుధ్యాన వసంతసంగిని, హృదారామేఽఘ-జీర్ణచ్ఛదా
స్రస్తా, భక్తిలతాచ్ఛటావిలసితా, పుణ్యప్రవాళాశ్రి ః
దీప్యంతే-గుణకోరకా జపవచఃపుష్పాణి-సద్వాసనాః,
జ్ఞానానందసుధామరందలహరీ సంవిత్ఫలాభ్యున్నతిః॥

అన్వయమ్:-

హృదారామే
శంభుధ్యాన వసంత సంగిని (సతి)
అఘజీర్ణచ్ఛదాః స్రస్తాః
భక్తిలతాచ్ఛటాః విలసితాః
పుణ్యప్రవాళ+ఆశ్రితాః
గుణకోరకాః దీప్యంతే
జపవచః పుష్పాః చ సద్వాసనాః
జ్ఞాన+ఆనందసుధామరందలహరీ-సంవిత్ఫలాభ్యున్నతిః -భవతు

---

భావము:— హృదయోద్యాన వనమునందు
సదాశివధ్యానమను వసంతఋతువుతోగూడినదగుచుండగా
పాపములను పండుటాకులు రాలినవి,
భక్తిలతాబృందమునుల్లసిల్లుచున్నది
పుణ్యమను చిగుళ్ళు నాశ్రయించినవి
సుగుణములను మొగ్గలు ప్రకాశించు చున్నవి
జపవాక్కులను పుష్పములను మంచివాసనగలవి (అగును)
బ్రహ్మజ్ఞానానందామృత మరంద తరంగములయందు
జ్ఞాన ఫలాభివృద్ధియగుగాక:

---

శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ నిత్యానంద రసాలయం సురముని స్వాంతాంబుజాతా
శ్రయం
స్వచ్ఛం-సద్ద్విజసేవితం కలుషహృత్సద్వాసనా
విష్కృతం
శంభుధ్యాన సరోవరం వ్రజ మనోహంసావతంస! స్థిరం
కిం క్షుద్రాశ్రయ పల్వలభ్రమణ సంజాతశ్రమం
ప్రాప్స్యసి॥

అన్వయమ్:- హే మనోహంసావతంస!

నిత్య+ఆనంద+రసాలయం

సురముని స్వాంత+అంబుజాత+ఆశ్రయం

స్వచ్ఛం

సత్+ద్విజసేవితం

కలుషహృత్+సత్+వాసన+అవిష్కృతం

స్థిరం

శంభుధ్యాన సరోవరం-వ్రజ

క్షుద్రాశ్రయ పల్వలభ్రమణ సంజాతశ్రమం

కిం - ప్రాప్స్యసి

---

భావము:- ఓ హృదయ మరాళ రాజమా!

శాశ్వత బ్రహ్మానంద జలాశయమును

దేవముని హృదయాంభోజాశ్రయమును

శుద్ధమైనట్టిదియును

శ్రీవాణీ ప్రసన్నాభవతు

సద్బ్రాహ్మణులచేత సేవింపఁబడునదియు
(ఉత్తమ పక్షులచేత సేవింపఁబడునదియు)
పాపములను పోగొట్టి - మహాసనలచే పెదజల్లఁబడునదియు
శాశ్వతమైనదియునగు
పరమేశ్వరధ్యాన సరోవరమును బ్రవేశింపుము
నీచాశ్రయమను మురికిగుంటలయందు దిరుగుటవలన గల్గిన శ్రమమ
ఏల పొందెదవు?

---

శ్లో॥ ఆనందామృతపూరితా-హరపదాంభోజాలవాలోద్యతా,
స్థైర్యోపఘ్న, ముపేత్య, భక్తిలతికా-శాఖోపశాఖాన్వితా
ఉచ్చైర్మానసకాయమానపటలీ-మాక్రమ్య, నిష్కల్మషా
నిత్యాభీష్టఫలప్రదా-భవతు-మే-సత్కర్మ సంవర్ధితా॥

అన్వయమ్:- హరపద—అంభోజాత + ఆలవాల - ఉద్యతా
ఆనంద—అమృత పూరితా
స్థైర్య - ఉపఘ్నం—ఉపేత్య—
శాఖా + ఉపశాఖా + అన్వితా
ఉచ్చైః + మానసకాయ మానపటలీం-ఆక్రమ్య
నిష్కల్మషా-సత్కర్మ సంవర్ధితా
భక్తిలతికా
మే-నిత్య + అభీష్టఫలప్రదా-భవతు॥

---

**భావము:-**

శివుని పాదపద్మమనెడు పాదులనుండి మొలకెత్తినట్టిదియు
సంతోషామృతముతో పెంపఁబడినదియు
స్థైర్యమను ప్రాకుడు కొయ్యను పొంది
కొమ్మలు రెమ్మలతోఁగూడినదై
ఉన్నతమగు హృదయమను పందిరి నాశ్రయించి
మలినములేనట్టిదియు-సత్కార్యములచే-పెంపొందింపఁబడినదియు
భక్తియను తీగ
నాకు ఎల్లప్పుడిష్టమైన ఫలము నిచ్చునట్టిది యగుగాక

---

*శ్లో॥ సంధ్యారంభవిజృంభితం, శ్రుతిశిరస్స్థానాంతరాధిష్ఠితం*
*సప్రేమభ్రమరాభిరామ, మసకృత్సద్వాసనా శోభితం,*
*భోగీంద్రాభరణం, సమస్తసుమనః పూజ్యాం,*
*గుణావిష్కృతం,*
*సేవే- శ్రీగిరి మల్లికార్జున మహాలింగం, శివాలింగితమ్॥*

**అన్వయమ్:-** సంధ్యారంభ విజృంభితం
శ్రుతిశిరః + స్థాన + అంతర + అధిష్ఠితం
సప్రేమభ్రమర + అభిరామం
అసకృత్ + సత్ + వాసనాశోభితం
భోగీంద్ర + ఆభరణం
సమస్త సుమనః పూజ్యం
గుణ + ఆవిష్కృతం
శివాలింగితం శ్రీగిరి మల్లికార్జున మహాలింగం-సేవే

---

భావము:-

సంధ్యాకాలారంభమునందు (తాండవముచే) విజృంభించునదియు
వేదాంతములయందు నివసించి యుండునదియు
ప్రేమతోఁగూడిన భ్రమరంబుతో (భ్రమరాంబతో) మనోహరమైనదియు
నిరంతర సత్పరిమళములతో విరాజిల్లునట్టిదియు
నాగేంద్రుని భూషణముగా గలదియు
సకలదేవతలచే నారాధింపఁదగినదియు
సద్గుణములచే ప్రకాశింపఁబడునదియు
ఉమాదేవిచేఁగౌగిలింపఁబడునదియగు
శ్రీశైల మల్లికార్జున మహాలింగమును
సేవింతును

(ఇందలి కొన్ని విశేషణ పదములు - శ్రీశైలమల్లికార్జునస్వామి
పరముగను - మల్లికాలత పరముగ
అర్జున వృక్షపరముగ నాశ్లేషించియున్నవి.)

---

శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ భృంగీచ్ఛానటనోత్కటః-కరిమదగ్రాహీ-స్ఫురన్మాధవా
హ్లాదో నాదయుతో మహాసితవపుః పంచేషుణాచాదృతః
సత్పక్ష స్సుమనోవనేషు-స పున స్సాక్షాన్మదీయేమనో
రాజీవే భ్రమరాధిపో-విహరతాం-శ్రీశైలవాసీ విభుః॥

అన్వయమ్:- భృంగి+ఇచ్ఛా+నటన+ఉత్కటః
కరిమదగ్రాహీ-స్ఫురత్+మాధవ+ఆహ్లాదః
నాదయుతః-మహాసితవపుః (మహా+అసితవపుః)
పంచేషుణా-చ-ఆదృతః-
సుమనః+అవనేషు+సత్+పక్షః-(సుమనోవనేషు-సత్పక్షః)
శ్రీశైలవాసీ విభుః-సః భ్రమరాధిపః
పునః-సాక్షాత్-మదీయే+మనోరాజీవే
విహరతామ్॥

---

భావము:- భృంగియను ప్రమథుని యిష్టముచే
తాండవనాట్యాతిశయముగలట్టిదియు
(ఆడుతుమ్మెద కోరికచేత నటనాతిశయమును గలదియు)
గజాసురుని పొగరడంచిన వాడును-
(కరిమదజలమును గ్రహించునదియు)
విలసిల్లుచున్న రమారమణునికి ఆనందమును గల్గించువాడును.
(వికాసిల్లు వసంత ఋతువుకు వినోదమును గల్గించునదియు)
ఓంకారనాదముతోగూడినవాడును (ఝుంకారధ్వనితోగూడినదియు)

శ్రీవాణీ ప్రసన్నారసః

మిక్కిలి తెల్లని దేహమును గలవాఁడును
(మిక్కిలి నల్లని తనువును గలతియు)
మన్మథునిచే నభిమానింపఁబడువాఁడును
(పుష్పబాణునిచే నాదరింపఁ బడు నదియు)
దేవతలను రక్షించు పక్షమునందుండు వాఁడును
(పూలతోటయందు పక్షపాతమును గలదియు)
శ్రీశైలవాసియగు నా భ్రమరాంబికా వల్లభుడు
(శ్రీగిరివాసియగు నా భ్రమరాధిపతి)
మఱల నాహృదయ పద్మమునందు విహరించుగాక!

---

శ్లో॥ కారుణ్యామృత వర్షిణం, ఘనవిపద్గ్రీష్మచ్ఛిదాకర్మఠం,
విద్యాసస్య ఫలోదయాయ సుమనస్సంసేవ్య,
మిచ్ఛాకృతిం
నృత్యద్భక్త మయూర, మద్రినిలయం, చంచజ్జటా
కుండలం
శంభో! వాంఛతి-నీలకంధర!-సదా-త్వాం-మే
మనశ్చాతకః

అన్వయమ్:- హే శంభో! నీలకంధర!
కారుణ్య + అమృత వర్షిణం
ఘనవిపత్ + గ్రీష్మచ్ఛిదా కర్మఠం
విద్యాసస్య ఫల + ఉదయాయ సుమనస్సంసేవ్యం
ఇచ్ఛాకృతిం
నృత్యత్ + భక్తమయూరం
అద్రినిలయం
చంచత్ + జటా కుండలం
త్వాం-మే-మనశ్చాతకః-సదావాంఛతి॥

---

## శ్రీవాణీ ప్రసన్నావతు

**భావము:-** ఓ శంకరా! నీలకంఠా!

దయామృతమువర్షించుచును వాడవును
మహాపదలనెడి వేసవిని పోగొట్టెడి వాడవును
విద్యయను పైరు పండుటకునై దేవతలచే సేవింపబడువాడవును
ఇచ్ఛవచ్చిన రూపముగలవాడవును
నాట్యమాడునట్టి భక్తులనెడి నెమళ్ళను గలవాడవును
పర్వతనివాసమును గలవాడవును
సంచరించు జడలను కుండలములను గలవాడవును అగు
నిన్ను నామనస్సనెడు వనకోయిల యెల్లప్పుడు కోరుచున్నది

---

*శ్లో॥ ఆకాశేన-శిఖీ-సమస్త ఫణినాం-నేత్రాకలాపీ నతా*
*నుగ్రాహీ ప్రణవోపదేశనినదైః కేకీతి యోగీయతే*
*శ్యామాం శైలసముద్భవాం ఘనరుచిం దృష్ట్వా*
*నటంతం ముదా*
*వేదాంతోపవనే విహార రసికం-తం నీలకంఠం భజే*

**అన్వయమ్:-** ఆకాశేన-శిఖీ

సమస్త ఫణినాం నేత్రాకలాపీ
నతానుగ్రాహీ
ప్రణవోపదేశ నినదైః-కేకి + ఇతి యోగీయతే
శ్యామాం-ఘనరుచిం
శైలసముద్భవాం-దృష్ట్వా
ముదా-నటంతం-వేదాంత + ఉపవనే-విహార రసికం
తం నీలకంఠం-భజే

## శ్రీ వాణీ ప్రసన్నా భవతు

భావము:- ఆకాశమునే కేశములుగా గల్గుటచేత దిగంబరునిగ
సకలపర్వతముల ప్రభుత్వాధికారముఁగ గలవానిగ
నమస్కరించువారి ననుగ్రహించు వానిగ
ఓంకారోపదేశ నాదముచేత కేకియని కీర్తింపఁబడువాఁడును
మధ్యయౌవ్వనముచే నొప్పునట్టిదియు
మేఘకాంతివంటి గొప్పకాంతి గల్గినదియు నగు
గిరిజను గాంచి
సంతోషముతో నాట్యమాడు నట్టివాడును - ఉపవిష్టవనమునందు
విహరించు రసజ్ఞుఁడైన
ఆ నీలకంఠుని సేవించుచున్నాను
(నీలకంఠ' శబ్దమువలన శివపరముగా నెమలిపరముగా
శ్లేషయొప్పుచున్నది.

---

శ్లో|| సంధ్యా-ఘర్మదినాత్యయో హరికరాఘాత
ప్రభూతానక
ధ్వానో-వారిదగర్జితం, దివిషదాం దృష్టిచ్ఛటా-
చంచలా,
భక్తానాం పరితోషబాష్పవితతి, ర్వృష్టి, ర్మయూరీ-
శివా
యస్మి న్నుజ్జ్వల తాండవం విజయతే, తం
నీలకంఠం-భజే॥

శ్రీవాణీ ప్రసన్నా భవతు

అన్వయః:- సంధ్యా-ఘర్మదినాత్యయః
హరికరాఘాతప్రభూతానకధ్వానః-వారిదగర్జితం
దివిషదాం దృష్టిచ్ఛటా-చంచలా
భక్తానాం పరితోషబాష్పవితతిః-వృష్టిః
శివా-మయూరీ
యస్మిన్-ఉజ్జ్వల తాండవం-విజయతే
తం-నీలకంఠం-భజే

---

భావము:- సంధ్యాకాలమే-వానకాలముయొక్క ప్రారంభముగ
హరిచేతిమ్రోతగల పెద్దమద్దెల ధ్వనియే-మేఘగర్జనగ
దేవతల చూపుల సముదాయమే-చలించు మెఱపుతీగగ
భక్తులయానందబాష్ప సముదాయమే-వర్షముగ
పార్వతీదేవియే-నెమలిగను
ఒప్పుచు నెవ్వనియందు నుల్లాసకరమగు తాండవనృత్యము
విరాజిల్లు చున్నదో,
ఆ నీలకంఠుని సేవించుచున్నాను

---

## శ్రీవాణీ ప్రసన్నాశతకము

శ్లో॥ ఆద్యా-యామిత తేజసే, శ్రుతిపదై ర్వేద్యాయ
సాధ్యాయ, తే-
విద్యానందమయాత్మనే, త్రిజగతస్సంరక్షణోద్యోగినే,
ధ్యేయా-యాఖిలయోగిభి, స్సురగణైర్గే యాయ,
మాయావినే
సమ్యక్తాండవ సంభ్రమాయ, జటినే-సేయం-నతి-
శ్శంభ వే॥

అన్వయమ్.- ఆద్యాయ-అమితతేజసే
శ్రుతిపదై ర్వేద్యాయ-సాధ్యాయ
విద్యానందమయాత్మనే
త్రిజగత్సంరక్షణోద్యోగినే
అఖిలయోగిభిః-ధ్యేయాయ
సురగణైః గేయాయ
మాయావినే
సమ్యక్+తాండవ సంభ్రమాయ
జటినే-శంభవే
తే-సా-ఇయం-నతిః,

---

భావము:- సృష్టికి మొదటివాఁడును-మహాతేజస్వియును
వేదమార్గమున నెఱుంగఁ దగిన వాఁడును సాధింపఁదగినవాఁడును
జ్ఞానానందమయాత్ముఁడును

ముల్లోకములను సంరక్షింప నుద్యమించువాఁడును,
సకలయోగులచే ధ్యానింపఁదగినవాఁడును
దేవతాబృందముచేత కీర్తింపఁబడుటకు దగినవాఁడును,
మాయా స్వరూపుఁడును
మహాతాండవ నృత్యోత్సాహము గలవాఁడును
జటాధారియును-శుభంకరుఁడును అగునట్టి
నీకు శక్తిమయమైన యీ నమస్కారము.

---

శ్లో॥ నిత్యాయ-త్రిగుణాత్మనే-పురజితే-కాత్యాయనీ శ్రేయసే
సత్యా-యాదికుటుంబినే-మునిమనః ప్రత్యక్ష
చిన్మూర్తయే-
మాయాసృష్ట జగత్త్రయాయ-సకలామ్నాయాంత
సంచారిణే
సాయంతాండవసంభ్రమాయ-జటినే-సేయం-నతి
శ్శంభవే

అన్వయమ్ - నిత్యాయ-త్రిగుణాత్మనే
పురజితే-కాత్యాయనీ శ్రేయసే
సత్యాయ-ఆదికుటుంబినే
మునిమనః ప్రత్యక్ష చిన్మూర్తయే
మాయాసృష్ట జగత్త్రియాయ
సకల + ఆమ్నాయాంత సంచారిణే
సాయం తాండవ సంభ్రమాయ
జటినే-శంభవే
సా-ఇయం-నతిః

శ్రీవాణీ ప్రసన్నాస్తాను

భావము:-

నిత్యుడును-సత్త్వరజస్తమములను మూడుగుణములతో
నొప్పువాడును
త్రిపురములను జయించిన వాడును-
పార్వతీదేవికి మంగళరూపుడును
సత్యరూపుడును-తొలిగృహస్థుడును
మునుల హృదయమునకు గోచరించు జ్ఞానస్వరూపుడును
మాయచే సృష్టించిన ముల్లోకములను గలవాడును
సకలవేదాంతములయందు సంచరించువాడును
సాయం సంధ్యాసమయమున తాండవనాట్యమాడుటయందు
ఉత్సాహముగలవాడును
జటాధారియును—అగు శంభునకు
భక్తిపూర్వకమగు ఇదియే నమస్కారము

శ్లో॥ నిత్యం-స్వోదర పూరణాయ సకలానుద్దిశ్య-విత్తాశయా,
వ్యర్థం పర్యటనం-కరోమి, భవతస్సేవాం న జానే! విభో!
మజ్జన్మాంతర పుణ్యపాక బలత,స్త్వం-శర్వ! సర్వాంతర
స్తిష్ఠ-స్యేవ-హి-తేన, వా పశుపతే.! తే-రక్షణీయో౽
స్మ్యహమ్॥

అన్వయమ్:- హే విభో! నిత్యం-స్వోదరపూరణాయ
విత్తాశయా
సకలానుద్దిశ్య-వ్యర్థం-పర్యటనం కరోమి
భవతః + సేవాం-న-జానే।
హేశర్వ! మజ్జన్మాంతర పుణ్యపాక బలతః
త్వం సర్వాంతరః + తిష్ఠసి
తేన-హి-ఏవ
హే పశుపతే! తే-అహం-రక్షణీయః + అస్మి

---

భావము:- ఓ ప్రభూ! ఎల్లప్పుడు నాకడుపునింపుకొనుటకై
ధనాశచేత
సకలమానవుల నుద్దేశించి-నిష్ప్రయోజనముగ సంచారమును
చేయుచున్నాను నీసేవను ఎఱుంగను
ఓ శంకరా! నాజన్మాంతర పుణ్య పరిపక్వ సామర్థ్యంబున
నీవు సర్వాంతర్యామిగా నొప్పుచున్నావు
ఆకారణముచేతనే
ఓ పశుపతీ! నీకు నేను కాపాడఁ దగినవాఁడనయితిని

---

శ్రీవాణీ ప్రపన్నాభవతు

శ్లో॥ ఏకో-వారిజబాంధవః,క్షితినభోవ్యాప్తం-తమోమండలం
భిత్త్వా,లోచనగోచరోఽపి-భవతి, త్వంకోటిసూర్య
ప్రభః
వేద్యః కిం-న భవస్యహో! ఘనతరం కీదృగ్భవే-
న్మత్తమః
తత్సర్వం వ్యపనీయ,మే-పశుపతే! సాక్షాత్ప్రసన్నో-భవ

అన్వయమ్:- వారిజబాంధవః-ఏకః-అపి
క్షితినభోవ్యాప్తం-తమోమండలం-భిత్త్వా
లోచనగోచరః-భవతి॥
హేపశుపతే! త్వం కోటి సూర్యప్రభః (అపి)
కిం నవేద్యః భవసి?
అహో! మత్ + తమః కీదృక్ ఘనతరం భవేత్?
తత్+సర్వం-వ్యపనీయ
మే సాక్షాత్ ప్రసన్నః భవ

---

భావము:- పద్మబాంధవుఁడు (సూర్యుడు) ఒక్కడే యైనను
భూమ్యాకాశములయందు వ్యాపించిన చీకటి పుంజమును-భేదించి
కన్నుల కగుపడుచున్నవాఁడు అగుచున్నాఁడు.
ఓ పశుపతీ! నీవు కోటిసూర్యుల కాంతిగల వాఁడవయ్యును
ఎందులకు తెలియఁబడకున్నావు?
ఔరా! నా యజ్ఞానము ఏమంత గొప్పదియగును?
నీవు-దానినంతటిని పోఁగొట్టి
నాకు స్వయముగాఁ బ్రసన్నుఁడవు గమ్ము.

---

శ్రీవాణీ ప్రసన్నా భవతు

శ్లో॥ హంసః-పద్మవనం, సమిచ్ఛతి-యథా, నీలాంబుదం-చాతకః,
కోకః-కోకనద ప్రియం, ప్రతిదినం, చంద్రం-చకోర స్తథా,
చేతో వాంఛతి-మామకం-పశుపతే!-చిన్మార్గమృగ్యం, విభో
గౌరీనాథ-!-భవత్పదాబ్జయుగళం-కైవల్య సౌఖ్య ప్రదమ్॥

అన్వయమ్ - హే విభో! పశుపతే!
ప్రతిదినం — హంసః-పద్మవనం
చాతకః-నీలాంబుదం
కోకః-కోకనదప్రియం
చకోరః-చంద్రం
యథా-సమిచ్ఛతి-తథా
హే గౌరీనాథ! చిన్మార్గమృగ్యం-కైవల్య సౌఖ్యప్రదం
భవత్పదాబ్జ యుగళం
మామకం-చేతః-వాంఛతి॥

భావము:- ఓ ప్రభూ! పశుపతీ! ప్రతిదినము హంస సరోవరమును
చాతకపక్షి-కారుమబ్బును
చక్రవాకపక్షి-పద్మబాంధవుని (సూర్యుని)
చకోరపక్షి-చంద్రుని
ఎట్లు కోరుచున్నవో-అట్లే

శ్రీవాణీ ప్రసన్నాభవతు

ఓ పార్వతీ పతీ!

జ్ఞానమార్గముచే నన్వేషింపదగినదియు-మోక్షసౌఖ్యమును

సమకూర్చునదియునగు

నీపాద పద్మయుగళమును

నాయొక్క-మనస్సు కోరుచున్నది

---

*శ్లో॥ రోధ-స్తోయహృతః, శ్రమేణ-పథికశ్ఛాయాతరో*
*ర్వృష్టితో*
*భీత-స్స్వస్థగృహం, గృహస్థమతిథి ర్దీనః-ప్రభుం*
*ధార్మికం.*
*దీపం—సంతమసాకుల శ్చ శిఖినం -శీతావృతః స్త్వం-*
*తథా*
*చేత! స్సర్వభయాపహం-వ్రజ-సుఖం-శంభోః*
*పదాంభోరుహమ్*

అన్వయమ్ - తోయహృతః-రోధః

పథికః శ్రమేణ-ఛాయాతరుం

వృష్టితః-భీతః-స్వస్థగృహం.

అతిథిః —గృహస్థం.

దీనః-ధార్మికం. ప్రభుం

సంతమస + ఆకులః—దీపం

శీతావృతః—శిఖినం.

(యథా ఇచ్ఛతి) తథా-హేచేతః-త్వం

సర్వభయాపహం-సుఖం-

శంభోః పదాంభోరుహం-వ్రజ

---

శ్రీవాణీ ప్రసన్నాభవతు

భావము:- (శరద) నీటిలోఁగొట్టుకొనిపోవువాఁడు-గట్టును
బాటసారి ఆయాసముతో చెట్టునీడను,
వానకు భయపడినవాఁడు-భద్రమగు ఇంటిని
అతిథి—గృహస్థుని,
దీనుఁడు—ధర్మాత్ముఁడైన రాజును,
చీకటియందు చీకాకుఁబడువాఁడు — దీపమును
చలిగాలిలోఁగ్రమ్మబడినవాఁడు — అగ్నిని
(ఎట్లుకోరుకొనునో) అట్లే - ఓమనసా! నీవు
సమస్త భయములను పోగొట్టునట్టిదియు-సుఖప్రదమును
అగు శంకరుని పాదపద్మమును ఆశ్రయింపుము.

---

శ్లో॥ అంకోలం-నిజబీజసంతతి, రయస్కాంతోపలం-సూచికా,
సాధ్వీ-నైజవిభుం, లతా క్షితిరుహం, సింధు-స్సరిద్వల్లభం
ప్రాప్నో-తీహ యథా, తథా పశుపతేః పాదారవిందద్వయం
చేతోవృత్తి-రుపేత్య తిష్ఠతి సదా-సా భక్తిరిత్యుచ్యతే॥

అన్వయమ్:- ఇహ-నిజబీజసంతతిః....అంకోలం,
సూచికా—అయస్కాంతోపలం
సాధ్వీ—నైజవిభుం
లతా—క్షితిరుహం
సింధుః—సరిద్వల్లభం
యథా — ప్రాప్నోతి
తథా-చేతోవృత్తిః

శ్రీవాణీ ప్రపన్నాభవతు

పశుపతేః-పాదారవిందద్వయం-ఉపేత్య

సదా—తిష్ఠతి

సా-శక్తిః+ఇతి+ఉచ్యతే॥

భావము -

ఈ లోకమునందు-తనవిత్తనముల సముదాయము ఊడుగు చెట్టును

సూది-సూదంటురాతిని,

పతివ్రత—తనపతిని

తీగ—చెట్టును

నది—సముద్రుని

ఎట్లు చేరుచున్నదో—

అట్లే-(నా)మనోవ్యాపారము

శివుని పాదపంకజ యుగళమును పొంది

సదా నిలుచు చున్నది,

అదియే శక్తియని చెప్పఁబడుచున్నది

## శ్రీవాణీ ప్రసన్నభవతు

శ్లో॥ ఆనందాశ్రుభి-రాతనోతి-పులకం, నైర్మల్యత-శ్ఛాదనం,
వాచా శంఖముఖస్థితై-శ్చ-జఠరాపూర్తిం చరిత్రామృతైః
రుద్రాక్షై-ర్భసితేన-దేవ! వపుషోరక్షాం, భవద్భావనా
పర్యంకే వినివేశ్య, భక్తి జననీ, భక్తార్భకం-రక్షతి॥

**అన్వయమ్:-** హే దేవః భక్తిజననీ
ఆనందాశ్రుభిః-పులకం (ఆతనోతి)
నైర్మల్యతః-ఛాదనం (ఆతనోతి)
వాచాశంఖముఖస్థితైః-చరిత్రామృతైః-జఠరాపూర్తిం (ఆతనోతి)
రుద్రాక్షైః-భసితేన-వపుషః రక్షాం (ఆతనోతి)
భవత్ + భావనా పర్యంకే-వినివేశ్య
భక్తార్భకం-రక్షతి॥

---

**భావము:-** ఓ దేవా! భక్తియను తల్లి
సంతోషబాష్పములతో పులకలను
స్వచ్ఛమైన భావముతో-తెల్లని పొత్తిగుడ్డను కప్పుటను
వేదాంతవాక్కులను శంఖమునందున నొప్పు చరిత్రయనెడి పాలతో
కడుపునింపుటను
రుద్రాక్షలతో విభూతి -దేహమును కాపాడుటను
చేయుచున్నది
నీధ్యానమనెడి శయ్యయందుంచి
భక్తుడనెడిపసిబిడ్డను రక్షించుచున్నది.

---

శ్లో॥ మార్గావర్తిత పాదుకా-పశుపతే రంగస్యకూర్చాయతే,
గండూషాంబు నిషేచనం పురరిపోర్దివ్యాభిషేకాయతే,
కించిద్భక్షిత మాంసశేషకబళం-నవ్యోపహారాయతే,
భక్తిః-కిం-న-కరో-త్యహో,వనచరో-భక్తావతంసాయతే

అన్వయమ్:-

మార్గావర్తిత పాదుకా-పశుపతే రంగస్య కూర్చాయతే
గండూషాంబు నిషేచనం-పురరిపోః దివ్యాభిషేకాయతే
కించిత్ + భక్షిత మాంస శేషకబళం-నవ్యోపహారాయతే
వనచరః-భక్తావతంసాయతే
అహో! భక్తిః-కిం-న-కరోతి

---

భావము:-

బాటపై తిరిగెడిచెప్పు-పశుపతి దేహమునకు
కుంచె యగుచున్నది.
పుక్కిటినీటితోఁ దడపుట-పురహరునకు
దివ్యాభిషేకమగుచున్నది.
కొంచెము తినఁబడగా మిగిలిన మాంసపుముద్ద
మాతవ నైవేద్యమగుచున్నది
అటవికుఁడు-భక్తాగ్రగణ్యుఁడగుచున్నాఁడు
ఔరా! భక్తియేమి చేయఁజాలదు!

---

శ్లో॥ వక్షస్తాడన మంతకస్య, కఠినాపస్మార-సంమర్దనం,
భూ భృత్పర్యటనం, నమత్సురశిరః కోటీర-సంఘర్షణం
కర్మేదం, మృదులస్య- తావకపదద్వంద్వస్య,-గౌరీపతే
మచ్చేతోమణి పాదుకా-విహరణం-శంభో! సదాంగీకురు॥

అన్వయమ్:- హే గౌరీపతే! శంభో!
అంతకస్య-వక్షస్తాడనం
కఠినాపస్మార-సంమర్దనం
భూభృత్పర్యటనం
నమత్సురశిరః కోటీర సంఘర్షణం
కర్మేదం
మృదులస్య-తావక పదద్వంద్వస్య
మచ్చేతోమణిపాదుకా విహరణం-సదాంగీకురు

---

భావము:- ఓ పార్వతీపతీ! శంకరా!
యమధర్మరాజు యొక్క రొమ్మును తన్నుట
కఠినమోహమువలన గల్గు మత్తును చితకఁగొట్టుట
కైలాసపర్వత సంచారమును
నమస్కరించు వేల్పుల కిరీటముల రాపిడియు-అనునట్టి
యీ కార్యము(ల)గావించు
నీ కోమలమగు పాదయుగ్మమునకు
నాహృదయమనెడి మణిపాదరక్షలతో వెల్లప్పుడు
సంచరించుట నంగీకరింపుము.

---

## శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ వక్షస్తాడన శంకయా-విచలితో-వైవస్వతో, నిర్జరాః
కోటిరోజ్జ్వల రత్నదీపకలికా-నీరాజనం-కుర్వతే,
దృష్ట్వా-ముక్తివధూ-స్తనోతి-నిభృతాశ్లేషం, భవానీపతే!
యచ్చేత- వ పాదపద్మ భజనం, తస్యేహ-కిం-
దుర్లభమ్

అన్వయమ్:- హే భవానీపతే!

యచ్చేతః-తవ పాదపద్మ భజనం (తం) దృష్ట్వా

వక్షస్తాడన శంకయా-వైవస్వతః

విచలితః

నిర్జరాః-కోటీరోజ్జ్వల రత్నదీపకలికా-

నీరాజనం-కుర్వతే

ముక్తివధూః-నిభృతాశ్లేషం-తనోతి॥

తస్య-ఇహ-దుర్లభం-కిమ్

---

భావము - ఓ గౌరీపతీ!

ఎవ్వని హృదయము నీపాదకమలముల సేవగావించునో

వానినిగాంచి

తొమ్మను తన్నును అను సందేహముతో యముఁడు

మిక్కిలి ఆందోళనపడుచున్నాడు

దేవతలు తమకిరీటములయందు వెలుగొందు రత్నదీపకళికలచే

హారతులిచ్చుచున్నారు

ముక్తికాంత బిగియారకౌగిలి పొందుచున్నది

అట్టి వానికిచ్చట దుర్లభమైనదేది గలదు?

---

శ్రీవాణీ ప్రసన్నా భవతు

శ్లో॥ క్రీడార్థం-సృజసి-ప్రపంచమఖిలం, క్రీడామృగాస్తే-జనాః
యత్కర్మాచరితం-మయా-చ-భవతః, ప్రీత్యై భవత్యేవ
తత్,
శంభో-స్వస్యకుతూహలస్య-కరణం-మచ్చేష్టితం-
నిశ్చితం,
తస్మా న్మామకరక్షణం, పశుపతే!-కర్తవ్యమేవ-త్వయా॥

**అన్వయమ్:-** హే శంభో!

అఖిలం-ప్రపంచం- (త్వం) క్రీడార్థం-సృజసి।
తే-జనాః-క్రీడామృగాః।
మయా కర్మాచరితం యత్ భవతః
తత్-ప్రీత్యై భవతి + ఏవ
మచ్చేష్టితం-స్వస్య-కుతూహలస్యకరణం-నిశ్చితం।
హే పశుపతే! తస్మాత్-మామకరక్షణం
త్వయా-కర్తవ్యం-ఏవ

---

**భావము:-** ఓ శంకరా!

సకల ప్రపంచమును (నీవు) వినోదమునకై సృష్టిచేయుచున్నావు
ఈ జనులు క్రీడామృగములు
నాచే గావింపఁబడు కార్యమేదిగలదో
అద్యది నీప్రీతికొఱకే యగుచున్నది
ఆ నా చేష్ట(నీ)స్వాభీష్టమునకే యొనరింపఁబడుట నిర్ణయింపఁబడినది
ఓ పశుపతీ! అక్కారణమువలన నా ర   మును
నీచేఁ జేయఁదగినదియే యగుచున్నది.

---

శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ బహువిధ పరితోష బాష్పపూర
స్ఫుట పులకాంకిత చారుభోగభూమిం
చిరపద ఫలకాంక్షి సేవ్యమానాం
పరమసదాశివ భావనాం- ప్రపద్యే॥

అన్వయమ్:-

బహువిధ పరితోష బాష్పపూరస్ఫుట పులకాంకిత
చారు భోగభూమిం
చిరపదఫలకాంక్షి సేవ్యమానాం
పరమ సదాశివభావనాం
ప్రపద్యే

---

భావము:-

అనేక విధములగు ఆనందాశ్రుప్రసారములచే స్పష్టమైన
పులకలకాస్పదమగు
సుందరమైన భోగభూమియగునట్టియు
శాశ్వతమగు మోక్షఫలము కాంక్షించువారిచే
సేవింపబడునట్టిదియునగు
పరమేశ్వరధ్యానమును
పొందుచున్నాను.

---

శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ అమితముదమృతం—ముహుర్దుహంతీం
విమల భవత్పదగోష్ఠ మావసంతీం
సదయ! పశుపతే! సుపుణ్యపాకాం
మమ పరిపాలయ భక్తిధేను మేకామ్

అన్వయమ్:- హే సదయ! పశుపతే!

ముహుః-అమితముదమృతం-దుహంతీం
విమలభవత్పదగోష్ఠం-ఆవసంతీం
సుపుణ్యపాకాం
మమభక్తిధేనుం ఏకాం
పరిపాలయ.

---

భావము:-

ఓ దయగలవాఁడా! పశుపతీ!
మాటిమాటికి-అంతులేని సంతోషామృతమును-పిదుకునదియు
స్వచ్ఛమైన నీపాదమను కొట్టమున నివసించు నట్టిదియు
సత్పుణ్యపరిపాకము నగు
నా భక్తియను గోవు(ను)నొక్కదానిని
పరిపాలింపుము

---

శ్లో॥ జడతా-పశుతా-కళంకితా
కుటిలచరత్వం-చ నాస్తి, మయి-దేవ
అస్తి-యది, రాజమౌళే!
భవదాభరణస్య-నాస్మి-కిం-పాత్రమ్

అన్వయమ్:-

హే దేవ! రాజమౌళే!
మయి
జడతా-పశుతా-కళంకితా-కుటిలచరత్వం నాస్తి
యది అస్తి
భవదాభరణస్య పాత్రం న + అస్మి కిమ్?

---

భావము:-

ఓ స్వామీ! చంద్రమౌళీ
నాయందు
(పర్వతమువలె) జడత్వమును-(ఎద్దువలె) పశుత్వమును
(చంద్రునివలె) కళంకిత్వమును-(సర్పమువలె)వక్రముగా
ప్రవర్తించుటయును
లేదు
అదియున్నచో
నీయాభరణముయొక్క-యోగ్యతను-పొందియుండనా? ఏమి?

---

శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ అరహసి–రహసి-స్వాతంత్రబుద్ధ్యా
వరివసితుంసులభః, ప్రసన్నమూర్తిః
అగణిత ఫలదాయకః, ప్రభు-ర్మే
జగదధికో-హృది-రాజశేఖరో-ఽస్తి॥

అన్వయమ్:-

ప్రసన్నమూర్తిః- అగణితఫలదాయకః
జగదధికః—ప్రభుః
రాజశేఖరః
మే-హృది-అస్తి
(అతః; స్వతంత్ర బుద్ధ్యా—అరహసి—రహసి
వరివసితుం—సులభః

---

భావము -

ప్రసన్నరూపుడును-లెక్కలేని ఫలముల నిచ్చువాడును
లోకాతిరిక్తుడును ప్రభువును అగు
రాజశేఖరుడు
నా హృదయమునందున్నాడు
అకారణమైన స్వతంత్రమగు బుద్ధితో-బహిరంగముగాగాని-
రహస్యముగాగాని
(నేను) పూజించుటకు సులభుడై యున్నాడు.

---

శ్రీ వాణీ ప్రసన్నా భవతు

శ్లో॥ ఆరూఢభక్తిగుణకుంచిత భావచాప
యుక్తై, శ్శివస్మరణబాణగణై-రమోఘైః,
నిర్జిత్య-కిల్బిషరిపూన్-విజయీ, సుధీంద్ర
స్సానంద-మావహతి-సుస్థిర రాజ్యలక్ష్మీమ్॥

అన్వయమ్:-

సుధీంద్రః
ఆరూఢ భక్తిగుణకుంచిత భావచాపయుక్తైః
అమోఘైః-శివస్మరణ బాణగణైః
కిల్బిషరిపూన్-నిర్జిత్య-విజయీ
సుస్థిర రాజ్యలక్ష్మీం-సానందం-ఆవహతి॥

---

భావము:-

మహాప్రజ్ఞావంతుఁడు
అధికమగు భక్తియను నారిచేత వంచబడిన భావమను ధనస్సుఁగలిగి
దివ్యమగు-శివధ్యానమను బాణసముదాయముచేత
పాపంబులను శత్రువులను-చంపి గెలుపుఁగొన్నవాడై
శాశ్వతమగు (మోక్ష) రాజ్యలక్ష్మిని నానందముతో
పొందుచున్నాఁడు.

---

శ్లో॥ ధ్యానాంజనేన-సమవేక్ష్య, తమః ప్రదేశం
భిత్వా-మహాబలిభి-రీశ్వరనామ మంత్రైః,
దివ్యాశ్రితం-భుజగభూషణ, ముద్వహంతి
యే-పాదపద్మ మిహ-తే-శివ! తేకృతార్థాః॥

అన్వయమ్:- హే శివ!

ధ్యానాంజనేన-సమవేక్ష్య.
మహాబలిభిః ఈశ్వరనామ మంత్రైః
తమః ప్రదేశం భిత్వా-యే
దివ్యాశ్రితం భుజగభూషణం
తే పాదపద్మం
ఇహ ఉద్వహంతి-తే కృతార్థాః॥

---

భావము :-

ఓ శంకరా!
ధ్యానమను కాటుకతో బాగుగా జూచి
మిక్కిలి బలిమిగల్గిన పరమేశ్వర నామమంత్రములచేత
అజ్ఞానావరణ ప్రదేశమును భేదించి, యెవ్వరు
దివ్యాశ్రితమును నాగాభరణమును అగు
నీపాద కమలమును
ఈలోకమునందు వహింతురో-వారు ధన్యులు.

---

## శ్రీవాణీ ప్రవచన్మాధవత

శ్లో॥ భూదారతా-ముదవహ-ద్యదపేక్షయా-శ్రీ
భూదార ఏవ-కి-మత-స్సుమతే! లభస్వ
కేదార-మాకలిత ము క్తి మహౌషధీనాం,
పాదారవింద భజనం,పరమేశ్వరస్య॥

అన్వయము:-

హే సుమతే!
యత్-అపేక్షయా- శ్రీభూదార ఏవ
భూదారతాం-ఉదవహత్॥
అతః కిం?
ఆకలిత ము క్తి మహౌషధీనాం-కేదారం
పరమేశ్వరస్య పాదారవింద భజనం-లభస్వ।

---

భావము:-

ఓ సుమతీ!
ఎయ్యాళచేత-శ్రీభూదేవులను భార్యలుగాఁ గలవాఁడే
భూమిని జీల్చుకొని పోవుట (వరాహత్వమును) వహించెను
అంతకంటె నేమికావలెను
కూడుకొన్న మోక్షము మహౌషధుల-పంటపొలమగు
పరమేశ్వరుని యొక్క పాదకమల సేవను
పొందుము.

---

శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ ఆశాపాశక్లేశ దుర్వాసనాది
భేదోద్యుక్తై, ర్దివ్యగంధై-రమందై:,
ఆశా శాటీకస్య పాదారవిందం,
చేత: పేటీం-వాసితాం-మే-తనోతు॥

అన్వయమ్:-

ఆశాశాటీకస్య పాదారవిందం
ఆశాపాశక్లేశ దుర్వాసనాది భేద + ఉద్యుక్తై:
అమందై: దివ్యగంధై:,
మే చేత: పేటీం
వాసితాం తనోతు

---

భావము :-

దిగంబరుఁడగు పరమేశ్వరుని పాదపద్మము
ఆశాపాశక్లేశ దుర్వాసనలను బోఁగొట్టుటయందు
బూనికఁగల్గిన
తీవ్రమగు దివ్య పరిమళముచేత
నా హృదయ పేటికను
నిండినదానిగాఁ జేయుగాక

---

### శ్రీవాణీ ప్రసన్నా భవతు

శ్లో॥ కల్యాణినం-సరస చిత్రగతిం-సవేగం
సర్వేంగితజ్ఞ-మనఘం-ధ్రువలక్షణాఢ్యం.
చేతస్తురంగ, మధిరుహ్య, చర-స్మరారే!
నేత స్సమస్త జగతాం-వృషభాధిరూఢ!

అన్వయమ్:-

హే వృషభాధిరూఢ! స్మరారేః
సమస్త జగతాం నేతః!
కల్యాణినం-సరసచిత్రగతిం-సవేగం
ధ్రువలక్షణాఢ్యం
మే చేతస్తురంగం అధిరుహ్య చర.

---

భావము:- ఓ వృషభవాహన! మదనారీ!
సకల జగన్నాయకా!
కల్యాణగుణముల గలదియు-సరసమైన చిత్రగతులను గలదియు
వేగముతోఁ గూడినదియు
సకల మనోభావముల నెఱుంగునదియు
పాప రహితమైనదియు
శిష్ట లక్షణములతోఁ గూడినదియు నగు,
నా హృదయాశ్వము నెక్కి సంచరింపుము

---

శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ భక్తిర్మహేశ పదపుష్కర—మావసంతీ,
కాదంబినీవ, కురుతే-పరితోష వర్షం
సంపూరితో-భవతి-యస్య మనస్తటాక,
స్త-జ్జన్మ సస్య-మఖిలం, సఫలం—చ-నాన్యత్॥

అన్వయమ్:-

మహేశపదపుష్కరం-ఆవసంతీ
భక్తిః-కాదంబినీవ-పరితోషవర్షం
యస్య మనస్తటాకం సంపూరితః-కురుతే
తేన తత్ జన్మసస్యం + అఖిలం
సఫలం-భవతి
అన్యత్-న-చ॥

---

భావము -

పరమేశ్వరుని పాదమను ఆకాశమున నొప్పుచు
భక్తి-మేఘమువలె సంతోషవర్షమును
ఎవ్వని హృదయ తటాకమున
నిండచేయుచున్నదో దానిచేత
వాని జన్మమను పైరంతయు ఫలించుచున్నది.
ఇతర జన్మముగాదు

---

శ్లో॥ బుద్ధి-స్థిరాభవితు, మీశ్వర పాదపద్మ
సక్తా, వధూర్విరహిణీవ-సదా-స్మరంతీ।
సద్భావనాస్మరణ—దర్శన-కీర్తనాది
సమ్మోహితైవ శివమంత్ర జపేన, వింతే॥

అన్వయమ్:-

సదా స్మరంతీ-విరహిణీ- వధూరివ
ఈశ్వరపాదపద్మసక్తా బుద్ధిః
స్థిరాభవితుం శివమంత్ర జపేన-సమ్మోహితైవ
సద్భావనా స్మరణ దర్శన కీర్తనాది వింతే॥

భావము:-

ఎల్లప్పుడు తలంచుకొనుచు, ప్రియునెడబాసిన కాంతవలె
భగవంతుని పాదపద్మములపై నాసక్తమగుబుద్ధి
నిలకడగల్గిన శివపంచాక్షరీ మంత్రముతో కూడుకొన్నదై
సదా ధ్యానధారణ దర్శనకీర్తనాదులను పొందుచున్నది.

## శ్రీవాణీ ప్రసన్నశతము

శ్లో॥ సదుపచార విధి, ష్వను బోధితాం
సవినయాం-సుహృదం-సముపాశ్రితాం
మమ-సముద్ధర-బుద్ధి మిమాం, ప్రభో!
వరగుణేన-నవోఢ వధూమివ॥

అన్వయః-

హే ప్రభో! సత్ + ఉపచార విధిషు
అనుబోధితాం-సవినయాం-సుహృదం-సముపాశ్రితం
మమ ఇమాం బుద్ధిం
వరగుణేన-నవ + ఊఢవధూమ్ + ఇవ
సముద్ధర॥

---

భావము :-

ఓ ప్రభూ! సత్సేవాకార్యములందు
తెలియ జెప్పబడినదియు-అణకువతో గూడినదియు
మిత్రాశ్రయము గలదియునగు
నా యీ బుద్ధిని
మంచిగుణముతో క్రొత్తకోడలి పిల్లనువలె
మిక్కిలి యుద్ధరింపుము

---

శ్లో॥ నిత్యం-యోగిమనస్సరోజదళ సంచారక్షమస్త్వత్క్రమః
శంభో! తేన కథం కఠోర యమరాడ్వక్షః కవాటక్షతిః
అత్యంతం మృదులం-త్వదంఘ్రియుగళం హా! మే
మనశ్చింతయ-
త్యేతల్లోచన గోచరం-కురు, విభో! హస్తేన సంవాహయే॥

అన్వయము:- హే శంభో!
త్వత్ + క్రమః,
నిత్యం-యోగిమనస్సరోజ దళసంచారక్షమః-
కఠోర యమరాట్ వక్షః కవాటక్షతిః
తేన కథమ్?
హా! త్వత్ + అంఘ్రియుగళం-అత్యంతం-మృదులం (ఇతి)
మే మనః చింతయతి।
హే విభో!
ఏతత్-లోచన గోచరం-కురు।
హస్తేన-సంవాహయే॥

---

భావము:- ఓ శంకరా-
నీపాదములు
యోగుల హృదయారవింద దళములయందు సంచరింప
సమర్థమగునట్టివి
కఠినమగు యమధర్మరాజుయొక్క వక్షః కవాటము నెగసి తన్నుట
దానిచే ఎట్లు సంభవించును?

శ్రీవాణీ ప్రసన్నాభవతు

అయ్యో! నీపాదద్వయము మిక్కిలి మెత్తనైనది (అవి) గా

నా మనస్సుతలంచుచున్నది.

ఓ ప్రభూ! (నీ పాదమును), నాకంటి కగుపడునట్లుగా జేయుము.

చేతితో నొత్తెదను

---

*శ్లో॥ ఏష్యత్యేష జనిం, మనోఽస్యకఠినం, తస్మిన్నటానీతి-మ*

*ద్రక్షాయై, గిరిసీమ్ని కోమలపదన్యాసః—పురాభ్యాసితః,*

*నో చేద్దివ్యగృహాంతరేషు-సుమన స్తల్పేషు-వేద్యాదిషు*

*ప్రాయస్సత్సు—శిలాతలేషు నటనం శంభో! కిమర్థం తవ*

అన్వయమ్:- హేశంభో! ఏషః_జనిం-ఏష్యతి।

అస్య-మః న_కఠినమ్

తస్మిన్ + అటాని + ఇతి-మత్ + రక్షాయై

తవ___కోమల పదన్యాసః

గిరిసీమ్ని-పురా + అభ్యాసితః

నో చేత్

దివ్యగృహాంతరేషు_సుమన స్తల్పేషు-వేద్యాదిషు

ప్రాయః సత్సు

శిలాతలేషు-నటనం-తవ_కిమర్థమ్?

---

# శ్రీవాణీ ప్రశ్నాశతకము

భావము:-

ఓ శంకరా! నీవునన్నుగూర్చి వీఁడు పుట్టఁగలఁడు
వాని మనస్సు కఠినమైనది
అతనిహృదయమునందుఁ దిగఁగ వలెనని-నన్ను కాపాడుటకై
నీమృదువైన పాదములుంచుట
కొండప్రదేశములయందు పూర్వమే నేర్వఁబడినది.
అట్లుగానున్నచో
దివ్యమందిరములు-పూలపాన్పులు.తిన్నెలు మున్నగునవి
అనేకముండఁగా
రాళ్ళపై నాట్యమాడుట—నీకెందులకు?

---

## శ్రీకాళీ ప్రసన్నభవతు

శ్లో॥ కంచిత్కాల-ముమామహేశ! భవతః-పాదారవిందా
ర్చనైః
కంచిద్ధ్యాన సమాధిభి-శ్చ, నతిభిః-కంచిత్కథాకర్ణనైః
కంచి, త్కంచి దవేక్షణై, శ్చ-నుతిభిః, కంచి, ద్దశా
మీదృశీం
యః-ప్రాప్నోతి-ముదా-త్వదర్పితమనా, జీవన్-
సముక్తః ఖలు

అన్వయమ్:- హే ఉమామహేశ! యః-ముదా త్వదర్పితమనాః
కంచిత్కాలం-భవతః-పాదారవిందార్చనైః
కంచిత్-ధ్యాన సమాధిభిః-చ
కంచిత్-నతిభిః; కంచిత్-కథాకర్ణనైః
కంచిత్-అవేక్షణైః; కంచిత్ నుతిభిః-చ
ఈదృశీం-దశాం-ప్రాప్నోతి; సః-ఖలు-జీవన్-ముక్తః

---

భావము:- ఓ ఉమాపతీ! ఎప్పుడు సంతోషముతో నీయందు
సమర్పింపబడిన మనస్సుగలవాడై
కొంతకాలము నీపాద కమలార్చనలచేత
కొంతసేపు ధ్యానసమాధుల చేతను
ఇంచుకకాలము మ్రొక్కులతోడను
కొందికాలము నీకథ లాలకించుట చేతను
కొంచముసేపు నీదర్శనములతోడను
ఇంచుక సమయము నీ స్తుతులతోడను
ఇట్టిస్థితిని పొందుచున్నాడో
వాడేగదా జీవన్ముక్తుడు

---

శ్లో॥ బాణత్వ-వృషభత్వ, మర్ధవపుషాభార్యాత్వ-
మార్యాపతే!
ఘోణిత్వం, సఖితా-మృదంగవహతా-చేత్యాదిరూపం
దధౌ॥
త్వత్పాదే నయనార్పణం చ కృతవాన్. త్వద్దేహభాగో
హరిః
పూజ్యాత్పూజ్యతరస్స-ఏవహి, నచే-త్కోవా
తదన్యోఽధికః

అన్వయము:- హే ఆర్యాపతే! త్వత్-దేహభాగః-హరిః
బాణత్వం-వృషభత్వం; అర్ధవపుషా భార్యాత్వం-ఘోణిత్వం
సఖితా-మృదంగవహతా-చ-ఇతి
ఆదిరూపం....దధౌ
త్వత్-పాదే-నయనార్పణం-చ-కృతవాన్
సః-పూజ్యాత్-పూజ్యతర-ఏవ-హి
న-చేత్-తదన్యః-అధికః-కఃవా?

---

భావము:- ఓ పార్వతీపతీ! నీదేహభాగమగు విష్ణువు
బాణముగా-నందిగా
అర్ధాంగియగు భార్యగా-వరాహముగా
(మోహినీ రూపమగు) సఖిగా-మృదంగమును మోయువానిగా
మున్నగురూపము(ల)ను ధరించెను
నీపాదములందు కన్నులను సమర్పించినవాఁడై
ఆ శ్రీహరి పూజ్యులలోఁ బూజ్యుఁడగు చున్నాడు.
అట్లు చేయనిచో నతనికంటె నితరుఁడధికుఁడెవ్వఁడగును

---

శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ జననమృతియుతానాం-సేవయా, దేవతానాం,
న-భవతి-సుఖలేశ, స్సంశయోనాస్తి-తత్ర
అజని-మమృతరూపం-సాంబ-మీశం-భజంతే
య ఇహ పరమసౌఖ్యం, తే-హి-ధన్యా, లభంతే॥

అన్వయము:-

జననమృతియుతానాం-దేవతానాం-సేవయా-
సుఖలేశః-న-భవతి।
తత్ర-సంశయః-నాస్తి।
యే-అజనిం-అమృతరూపం-సాంబం
ఈశం-భజంతే-తే-ధన్యాః-హి
తే-ఇహ పరమసౌఖ్యం-లభంతే॥

---

భావము:- జననమరణములతోఁగూడిన-దేవతల సేవచేత
ఇంచుక సుఖముగూడ గలుగకున్నది.
అందు సందేహములేదు
ఎవ్వరు అజవుఁడును అమృతస్వరూపుడును-ఉమాపతియు
అగు పరమేశ్వరుని పూజింతురో వారు ధన్యులు
వారు ఈ జన్మమునందు పరమసౌఖ్యమును
పొందుచున్నారు

---

## శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ శివ! తవపరిచర్యా, సన్నిధానాయ-గౌర్యా
భవ! మమగుణధుర్యాం-బుద్ధికన్యాం-ప్రదాస్యే,
సకల భువనబంధో!-సచ్చిదానంద సింధో!
సదయ! హృదయ గేహే-సర్వదా-సంవస-త్వమ్॥

అన్వయమ్;

హే సకల భువనబంధో!
హే సచ్చిదానంద సింధో!
సదయః-భవః శివః
గౌర్యా-తవ-పరిచర్యా
సన్నిధాయ-గుణధుర్యాం-మమ బుద్ధికన్యాం
ప్రదాస్యే॥
త్వం-మమ-హృదయగేహే-సర్వదా-సంవస॥

---

భావము -

ఓ సకలలోకబంధూ!
సత్తు-చిత్తు-ఆనందములకు సముద్రమైనవాఁడా!
దయతోఁగూడినవాఁడా! భవా! పరమేశ్వరా!
పార్వతీదేవితోఁగూడి నీకు సేవలొనరించ
చెంతనుండుటకు-సద్గుణవతియగు నా బుద్ధికన్యను
నొసంగఁగలను
నీవు నాహృదయ మందిరమునం దెల్లప్పుడు నివసింపుము

---

శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ జలధిమథనదక్షో—నైవపాతాళభేదీ
న-చ, వనమృగయాయాం—నైవ-లుబ్ధః-ప్రవీణః
అశన-కుసుమ—భూషా-వస్త్రముఖ్యాం-సపర్యాం
కథయ—కథ-మహం తే-కల్పయా, మీందుమౌళే,

అన్వయమ్:-

హే ఇందుమౌళే!
అహం-జలధి మథనదక్షః—న+ఏవ।
పాతాళభేదీ-చ-న।
వనమృగయాయాం-ప్రవీణః-లుబ్ధః-న+ఏవ।
తే-అశన-కుసుమ-భూషా-వస్త్రముఖ్యాం
సపర్యాం-కథం-కల్పయామి?
కథయ॥

---

భావము:-

ఓ రాజశేఖరా!
మంథరపర్వతంవలె) నేను సముద్రంను చిలుకుటకు సమర్థుడనుగాను
(వరాహమువలె) పాతాళలోకమును భేదించువాడను గూడాగాను
(కన్నప్పవలె) అడవిజంతువులను వేటాడుటకు నైపుణ్యము
పొందిన బోయవాడను గూడాగాను
నీకు భోజన పుష్ప భూషణ వస్త్రాది
సపర్యలను ఎట్లు సమకూర్చ గలను?
వచించుము.

---

శ్లో॥ పూజా ద్రవ్య సమృద్ధయో విరచితాః, పూజాం కథం కుర్మహే।
పక్షిత్వం-న చ వా కిటిత్వమపి న ప్రాప్తం మయా దుర్లభం
జానే-మస్తక-మంఘ్రిపల్లవ-ముమాజానే! న-తే౽హం విభో
నజ్ఞాతం హి-పితామహేన హరిణా తత్త్వేన ద్రూపిణా॥

అన్వయమ్:- హే ఉమాజానే!
పూజాద్రవ్య సమృద్ధయో-విరచితాః।
పూజాం—కథం—కుర్మహే?
దుర్లభం-పక్షిత్వం-కిటిత్వం-చ-వా
మయా—న—ప్రాప్తమ్।
హే విభో। అహం—తే—మస్తకం
అఘ్రిం పల్లవం—న—జానే।
పితామహేన—హరిణాతత్త్వేన-న—జ్ఞాతమ్॥

భావము:- ఓ పార్వతీ వల్లభా!
పూజాపత్త్రువులు దండిగాఁ గూర్పఁబడినవి।
పూజనెట్లు చేయఁగలము? ✓
దుర్లభమగు పక్షిత్వముమగానీ-వరాహత్వమునుగానీ
నాచేతఁబొందఁబడలేదు
ఓప్రభూ। నేను నీశిరమ్మును—పాదపల్లవమును ఎఱుంగను
బ్రహ్మచేతగాని విష్ణువుచేతగాని యెఱుఁగఁబడలేదుగదా

### శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ అశనం-గరళం, ఫణికలాపో,
వసనం-చర్మ, చ-వాహనం-మహోక్షః,
మమదాస్యసి-కిం కిమస్తి-శంభో!
తవ-పాదాంబుజ భక్తి-మేవ-దేహి॥

అన్వయః:-

హే శంభో! తవ-అశనం-గరళం,
ఫణీ-కలాపః। చర్మ-వసనం।
వాహనం-మహోక్షః।
మమ-దాస్యసి-కిం-అస్తి?
తవ-పాదాంబుజ భక్తిం-ఏవ-దేహి॥

---

భావము:-

ఓ శంకరా! నీకు భోజనము విషము.
పాము-భూషణము. తోలు-వస్త్రము.
వాహనము-పెద్దయెద్దు.
నాకిచ్చుటకు ఏమికలదు?
నీ పాదపద్మములపై భక్తిమాత్రము నిమ్ము

---

శ్రీవాణీ ప్రసన్నా భవతు

శ్లో॥ యదా—కృతాంభోనిధి-సేతుబంధనః,
కరస్థలాధః కృత—పర్వతాధిపః
భవామి-తే-లంఘితపద్మసంభవః
తదా-తవార్చా, స్తవ భావన-క్షమః॥

అన్వయమ్:-

యదా-కృతాంభోనిధి సేతుబంధనః
కరస్థం+అధః కృత పర్వతాధిపః
లంఘిత పద్మసంభవః
తదా-తవ+అర్చాః
స్తవ-భావన-క్షమః-భవామి

---

భావము:-

ఎప్పుడు (శ్రీరామునివలె) సముద్రమునకు
వారధిఁ గట్టినవాఁడనగుదునో
(అగస్త్యునివలె) అరచేతితో వదిమి వేయఁబడిన
పర్వతేంద్రుని గలవాఁడనగుదునో
అతిక్రమింపఁబడిన బ్రహ్మదేవుని గలవాఁడనగుదునో
అప్పుడు నీపూజకు
నీస్తోత్రమునకు (నేను) అర్హుఁడనగు చున్నాను

---

శ్లో॥ నతిభి-ర్నుతిభి స్త్వ-మీశ! పూజా
విధిభి-ర్ధ్యాన సమాధిభి-ర్న తుష్టః
ధనుషా-ముసలేన చా-శ్మభి-ర్వా:
వద-తే ప్రీతికరం, తథాకరోమి॥

అన్వయమ్;-

హే ఈశః త్వం
నతిభిః-నుతిభిః-పూజావిధిభిః-ధ్యానసమాధిభిః
న-తుష్టః।
ధనుషా-ముసలేన-చ-అశ్మభిః-వా
(న-తుష్టః)।
తే-ప్రీతికరం—వద।
తథా—కరోమి॥

---

భావము:-

ఓ పరమేశ్వరా! నీవు
మ్రొక్కులతో-స్తుతులతో-అర్చనావిధులతో-ధ్యానసమాధులతో
తృప్తిచెందవు
ధనస్సుచేత-రోకలిచేతను-రాళ్ళతోగాని
(తుష్టిపొందవు)
నీ కిష్టమైనదానిని వెల్లడింపుము.
ఆవిధముగా నేను చేయుదును

---

## శ్రీ వాణీ ప్రసన్నారకతు

శ్లో॥ వచసా-చరితం-వదామి, శంభో!
రహ-ముద్యోగవిధాసు-తే౽-ప్రసక్తః
మనసా౽కృతి మీశ్వరస్య-సేవే,
శిరసా-చైవ సదాశివం నమామి॥

అన్వయమ్:-

హే శంభో! అహం
తే-ఉద్యోగవిధాసు అప్రసక్తః।
వచసా-చరితం-వదామి।
మనసా-ఈశ్వరస్య-తవ ఆకృతిం-సేవే
శిరసా-చ-ఏవ-సదాశివం-నమామి

---

భావము:-

ఓ శంకరా! నేను
నీయొక్క యోగ విధానములందు అతిశయము లేనివాడను
వాక్కులతో నీగాథను పఠించు చున్నాను.
మనస్సుతో పరమేశ్వరుడవైన నీయాకృతిని సేవించుచున్నాను.
శిరస్సుతోడనే సదాశివుడవైన నిన్ను నమస్కరించు చున్నాను.

---

## శ్రీవాణీ ప్రశస్త్యనవతి

శ్లో॥ అద్యాఽవిద్యా-హృద్గతా_నిర్గతాసీ,
ద్విద్యా-హృద్యా-హృద్గతా,—త్వత్ప్రసాదాత్
సేవే-నిత్యం-శ్రీకరం-త్వత్పదాబ్జం
భావే-ముక్తేర్భాజనం-రాజమౌళే !॥

**అన్వయము:-**

హే రాజమౌళే!
త్వత్-ప్రసాదాత్
హృద్గతా-అద్య-అవిద్యా-నిర్గతాసీత్
హృద్యా-విద్యా-హృద్గతా।
శ్రీకరం-ముక్తేర్భాజనం-త్వత్-పదాబ్జం
భావే-నిత్యం-సేవే।

---

**భావము:-**

ఓ చంద్రశేఖరా!
నీయనుగ్రహమువలన
నా హృదయమునందుండిన అజ్ఞానము పోయినది,
మనోజ్ఞమగు జ్ఞానము హృదయమునందంతట నిలిచినది.
శుభంకరమును-మోక్షప్రదమునగు నీపాదపద్మమును
మనమ్మునందెల్లప్పుడును సేవించుచున్నాను

---

శ్రీవాణీ ప్రసన్నాఽభవతు

శ్లో॥ దూరీకృతాని దురితాని—దురక్షరాణి-
దౌర్భాగ్య దుఃఖ దురహంకృతి దుర్వచాంసి,
సారం త్వదీయ చరితం-నితరాం పిబంతం
గౌరీశ! మా మిహ సముద్ధర-సత్కటాక్షైః॥

అన్వయమ్:-

హే గౌరీశ।
దురక్షరాణి-దురితాని
దౌర్భాగ్య దుఃఖ దురహంకృతి దుర్వచాంసి
సత్కటాక్షైః దూరీకృతాని।
సారం-త్వదీయ చరితం
నితరాం-పిబంతం-మాం
ఇహ-సముద్ధర

---

భావము:-

ఓ పార్వతీ పతీ!
దుష్టాక్షరములు-పాపములు
దౌర్భాగ్య దుఃఖ దురహంకారములగు చెడ్డమాటలు
(నీ) స్వచ్ఛములగు కడగంటి చూపులతో
తొలగింపబడినవి.
సారభూతమగు నీగాథను
ఎల్లప్పుడు నాస్వాదించు చున్న నన్ను
ఈజన్మమునుండి యుద్ధరింపుము

---

## శ్రీ వాణీ ప్రసన్నాశతకము

శ్లో॥ సోమకళాధర మౌళౌ
కోమల ఘనకంధరే-మహామహసి
స్వామిని-గిరిజానాథే,
మామక హృదయం_నిరంతరం రమతామ్॥

అన్వయమ్:-

సోమకళాధర మౌళౌ।
కోమల ఘనకంధరే
మహామహసి-స్వామిని-గిరిజానాథే
మామకహృదయం-నిరంతరం-రమతామ్॥

---

భావము.-

చంద్రకళాధర మౌళియందు
మెత్తని మబ్బువంటి మెడఁగలవానియందును
మహాతేజస్వియును ప్రభువగు గౌరీనాథుని యందు
నా మానసమెల్లప్పుడును క్రీడించునుగాక

---

## శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ సా రసనా, తే నయనే, తావేవ-
కరౌ, స-ఏవ-కృతకృత్యః
యా, యే, యౌ, యో-భర్గం-వద
తీక్షేతే, సదార్చతః, స్మరతి॥

అన్వయమ్;-

యా భర్గం వదతి-సా-రసనా
యే (భర్గం) ఈక్షేతే-తే నయనే
యౌ (భర్గం) సదార్చతః-తే-ఏవ-కరౌ
యః (భర్గం) స్మరతి-స-ఏవ-కృతకృత్యః

---

భావము:-

ఎయ్యది శివుని బలుకుచున్నదో-యయ్యది నాలుక
ఏవి పరమేశ్వరుని గాంచునో-వయ్యవి కన్నులు
ఏవి సదాశివుని సెల్లప్పు డర్చించునో-యవియే చేతులు
ఎవ్వడు శంకరుని ధ్యానించునో-వాడే ధన్యుఁడు.

---

శ్రీ రాజీ ప్రసన్నాభవతు

శ్లో॥ "అతిమృదులౌ-మమచరణౌ,"
"అతికఠినం-తే-మనో, భవానీశ!"
ఇతి విచికిత్సాం-సంత్యజ,
శివ! కథమాసీత్-గిరౌ-తథా ప్రవేశః॥

అన్వయమ్:-

హే భవానీశ!
"మమచరణౌ-అతిమృదులౌ"
తే మనః అతికఠినం"-ఇతి
విచికిత్సాం—సంత్యజ।
హే శివః తథా-గిరౌ-ప్రవేశః
కథం ... ఆసీత్?

---

భావము:-

ఓ పార్వతీపతీ!
"నా పాదములు-మిక్కిలి మెత్తనైనవి"
నీ మనస్సు అతికఠినమైనదని అను
సందేహమును వదలిపెట్టుము-
ఓ పరమేశ్వరా!
ఇంతటి కఠినమైన పర్వత ప్రవేశము
ఎట్లయ్యేను? (ఎట్లాచేసితివి)

---

శ్లో॥ ధైర్యాంకుశేన-నిభృతం
రభసా దాకృష్య, భక్తి శృంఖలయా
పురహర! చరణాలానే-
హృదయ మదేభం, బధాన-చిద్యంత్రైః॥

**అన్వయమ్:-**

హే పురహర! హృదయమదేభం
ధైర్యాంకుశేన-రభసాత్ ఆకృష్య
భక్తిశృంఖలయా చరణాలానే
చిత్ + యంత్రైః-నిభృతం బధాన॥

---

**భావము:-**

ఓ త్రిపురారీ! నాచిత్తమను మత్తగజమును
ధైర్యమనెడి యంకుశముతో మిక్కిలి త్వరగా స్వాధీనముజేసికొని
భక్తియనెడి గొలుసులతో నీపాదములను స్తంభమునందు
నీమహిమ జ్ఞానంబులను యంత్రములచేత కదలకుండ బంధింపుము

---

శ్రీ వాణీ ప్రసన్నాశతకము

శ్లో॥ ప్రచరత్యనిశః-ప్రగల్భ వృత్త్యా
మదవా_నేష-మనఃకరీ గరీయాన్
పరిగృహ్య-నయేన-శక్తి రజ్జ్వా,
పరమస్థాణుపదం-దృఢం న-యామముమ్॥

అన్వయః:-

మదవాన్-గరీయాన్-ఏష-మనఃకరి
ప్రగల్భవృత్త్యా-అనిశః-ప్రచరతి॥
నయేన దృఢం శక్తి రజ్జ్వా పరిగృహ్య
అముం- పరమస్థాణుపదం-నయా॥

---

భావము:-

మదిమెక్కినదియు-మిక్కిలి గొప్పదియునగు
(నా) ఈ హృదయమను గజము
. విచ్చలవిడిగా నెదురుగా సంచరించు చున్నది
నేర్పుతో గట్టిదగు శక్తియను త్రాటితో పరిగ్రహించి
దీనిని పరమేశ్వర పదమును జేర్పుము.

---

శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ సర్వాలంకారయుక్తాం-సరళపదయుతాం, సాధువృత్తాం
సువర్ణాం
సద్భిస్సంస్తూయమానాం, సరసగుణయుతాం,
లక్షితాం లక్షణాఢ్యాం,
ఉద్యద్భూషావిశేషా, ముపగతవినయాం,
ద్యోతమానార్థరేఖాం
కళ్యాణీం-దేవ! గౌరీప్రియ!-మమకవితాకన్యకాం,
త్వం-గృహాణ॥

అన్వయమ్:-

హే గౌరీప్రియ! దేవ!
సర్వాలంకారయుక్తాం-సరళపదయుతాం
సాధువృత్తాం-సువర్ణాం
సద్భిః + సంస్తూయమానాం
సరసగుణయుతాం
లక్షితాం-లక్షణాఢ్యాం
ఉద్యత్ + భూషావిశేషాం
ఉపగతవినయాం
ఉద్యోతమాన + అర్థరేఖాం
కళ్యాణీం-మమకవితాకన్యకాం
త్వం-గృహాణ

---

శ్రీవాణీ ప్రసన్నాఽవతు

భావము:-

ఓ గిరిజావల్లభా! స్వామీ!

సర్వాలంకారములతో గూడినదియు-మృదుపదంబులతో నొప్పునదియు

సద్వృత్తయుక్తమైనదియు-మంచివర్ణములుగలదియు

పాదములచేఁ గొనియాడఁబడునదియు

సరసగుణములతో విలసిల్లునదియు

చూడఁదగినదియు-సల్లక్షణములతో నుదాత్తమైనదియు

ప్రకాశించు భూషాధిక్యముతో విరాజిల్లునదియు

వినయమును వహించినదియు

ప్రస్ఫుటమగు వర్ణరేఖలను గలదియు

మంగళప్రదయగు నా కవితాకన్యకను

నీవు స్వీకరింపుము

---

(ఈ శ్లోకము కవిత్వపరముగా కన్యకా పరముగా

వర్ణింపఁదగియున్నది)

శ్రీవాణీ ప్రసన్నాభవతు

శ్లో॥ ఇదం-తే-యుక్తం-వా, పరమశివ! కారుణ్యజలధే!
గతౌ_తిర్యగ్రూపం—తవ పదశిరోదర్శన ధియా,
హరిబ్రహ్మాణౌ తౌ, దివిభువి చరంతౌ-శ్రమయుతౌ,
కథం? శంభో! స్వామిన్!-కథయ, మమ-వేద్యోఽసి
-పురతః

అన్వయమ్:- హే కారుణ్యజలధే! పరమశివ!
తవపదశిరోదర్శనధియా-తిర్యగ్రూపం-గతౌ!
తౌ-హరిబ్రహ్మాణౌ-భువిదివి చరంతౌ-శ్రమయుతౌ!
హే శంభో! స్వామిన్!
మమ-పురతః-కథం-వేద్యః అసి?
ఇదం-తే-యుక్తం-వా?
కథయ॥

భావము:- ఓ కరుణాపయోనిధీ! పరమేశ్వరా!
నీపాదశిరోభాగములం బరికించు బుద్ధితో-పశుపక్షి రూపములను బొంది
ఆ విష్ణు బ్రహ్మలు భూమ్యాకాశములందు సంచరించువారై
ప్రయాసతో గూడిన వారగుచున్నారు.
ఓ శంకరా! స్వామీ!
నా యెదుట (నీవు) ఎట్లు గోచరింతువు?
ఇయ్యది నీకు తగునా
వచింపుము.

[శివుని పాదములగాంచుటకు విష్ణువు వరాహరూపమును-శిరోభాగమును బరికించుటకు బ్రహ్మ హంసరూపమును గ్రహించుట పురాణప్రసిద్ధము]

శ్లో॥ స్తోత్రేణాల, మహం-ప్రవచ్మి-న-మృషా_దేవా!
విరించ్యాదయః
స్తుత్యానాం-గణనా ప్రసంగ సమయే, త్వామగ్రగణ్యం
విదుః
మాహాత్మ్యాగ్ర విచారణప్రకరణే, ధానాతుషస్తోమవత్
ధూతా, స్త్వాం విదు రుత్తమో త్తమ ఫలం-శంభో!
భవత్సేవకాః

అన్వయమ్:- హే దేవః అహం-మృషా-న-వచ్మి
హే శంభో! స్తుత్యానాం-గణనా ప్రసంగసమయే
విరించ్యాదయః-త్వాం-అగ్రగణ్యం-విదుః
మహాత్మ్యాగ్రవిచారణ ప్రకరణే ధానాతుష స్తోమవత్ ధూతాః॥
భవత్సేవకాః-త్వాం-ఉత్తమోత్తమఫలం-విదుః॥
స్తోత్రేణ + అలమ్‌ః

---

భావము:- ఓస్వామీ! నేను అబద్ధము చెప్పను।
ఓ శంకరా! స్తోత్రమొనరింపఁదగినవారిని లెక్కించునపుడు
బ్రహ్మాదులు-నిన్ను-మొదట లెక్కింపఁదగినవానిగా నెఱుంగుదురు
మహిమాధిక్యమునుగూర్చి చర్చించు సందర్భమున
(తక్కినవారందరు) బొరుగుల పొట్టు కుప్పలవలె
తొలఁగద్రోయఁబడు చున్నారు.
నీ భక్తులు నిన్ను మహాశ్రేష్ఠమగు ఫలముగా నెఱుంగుదురు
కీర్తించుట చాలును

# శ్రీ శివానంద సంస్తవము

(ద్వితీయ భాగము)

## శ్రీ చంద్రశేఖర స్తవము

(స్వతంత్రము)

ఉ॥ శ్రీ గిరిజామనోహరుఁడు చిన్మయరూపుఁడు లోకరక్షణో
ద్యోగివరేణ్యుఁ డాద్యుఁడు ప్రయోజిత కార్యధురంధరుండు ది
వ్యాగమలోకవేద్యుఁడు విహాయసకేశుఁడు దేవదేవుఁడౌ
త్యాగి సతింతు నెప్పుడు మదాశయసిద్ధికి చంద్రశేఖరున్ 1

ఉ॥ వందనమో సతీరమణ! వందనమో భుజగేంద్ర భూషణా!
వందనమో జగన్నిలయ! వందనమో గిరిజా మనోహరా!
వందనమో కళాధరణ! వందనమో గజదైత్యమర్దనా!
వందనమో సురేంద్రనుత! వందనమో శివ! చంద్రశేఖరా! 2

ఉ॥ సమ్మతి నామనంబున ఘనంబుగ విన్నపమా మహేశ! తో
గ్రమ్మన శక్తితోడ - ననుగారియ బెట్టక కావుమంచు - క్షే
మమ్ముగ బ్రోవుమంచు-నవమానములార్చి-సుఖంబులిచ్చి పా
రమ్మును జేర్చుమంచు - ననురాగసుధాకర! చంద్రశేఖరా! 3

ఉ॥ చల్లనిగంగ నీశిరము జాబిలితోడుగ నెక్కియుండ- ను
త్ఫుల్లసరోజనేత్ర సహిమోన్నతయై హిమవత్తనూజ సం
తిల్లగ దేహమందు- చనుదెంచిన భక్తజనాళిమీద నీ
యుల్లము చల్లగా కరము లొప్పగ జల్లదె చంద్రశేఖరా! 4

ఉ॥ చక్కని సౌ[?]రాజమున చల్లని పర్ణకుటీరమందు నిం
పెక్కెడు పుష్పవాటికల కరకెక్కిన కొండల కోనలందు నీ
రెక్కిన వాహినీ తటుల నెక్కడను దివసేమి? భక్తి నీ
దిక్కనమన్న బ్రోచుట దీనజనావన! చంద్రశేఖరా! 5

# శ్రీ వాణీ ప్రసన్నాశతకము

ఉ॥ పట్టుమబెట్టుచుండెదవు పమన్యుల దయ్యములై గృహంబునం
దెట్టుల తట్టుకొందు పరమేశ్వర వృద్ధుడనై తి-రోగముల్
పుట్టగ బెట్టుచుండె-కడుముష్కరులై పగవారలెల్ల నన్
ముట్టడి సేయ జూచిరి ప్రమోదము దక్కునె? చంద్రశేఖరా। 6

ఉ॥ విత్తములేదు నాకు-పదవీమదచిత్తుల నాశ్రయింపగా
సత్తువలేదు నాకు-ఘనశక్తి సమీకరణార్థమైన గ
మ్మత్తులు సేయలేను-బహుమానము పాత్రుల కివ్వలేను- నా
చిత్తము విత్తు-గావుమయ క్షేమము నొసంగుచు చంద్రశేఖరా। 7

ఉ॥ నేర్వగలేదు వేదముల-నేర్పుమెయిన్నెఱుగంగలేదు నే
నుర్విని గల్గు శాస్త్రముల నొక్కటియైన-కళావిదుండగా
పేర్వడయంగలేదు-కరుపీఱరగాను-భవత్కృపాంబువుల్
బర్వకయున్న నేనెటుల గాసిలనేర్తును? చంద్రశేఖరా। 8

ఉ॥ వారిధి చిల్కలేను-పరివారసమేతుడనై పయోధికిన్
వారధిగట్టలేను-పసివాని దనూజుని వండి పెట్టగా
నేరను-మాంసమింతయిన నీకునొసంగగలేని నన్ను వే
ఠిరున బ్రోతువో? హర! మతిన్ దరికించగ చంద్రశేఖరా। 9

ఉ॥ శక్తుడనై శరీరముపై కరముం దలంపలేను— సం
రక్తుడనై నవద్యపువు రంజిలగా సగమౌచు మంత నా
శక్తికిమించు కార్యమది-శంకర! నీపదపంకజంబులన్
భక్తిమెయిన్ వహింతును-భుజంబులొసంగవె చంద్రశేఖరా। 10

ఉ॥ చూడగలేదు నాకిట వశిత్వము, మత్తమతంగజోద్ధతిన్
కేరకళంకమొప్పదు మహేంద్రుని మాడ్కి-మహాచలుండగాన్
గూడిచరింపరాక-మతికుత్సితరీతిగమింపలేను వి
న్నోదకగొబ్బ పామువలె-నోర్తునె, నన్నిక చంద్రశేఖరా!

ఉ॥ మర్కటమౌచు నామనము మానమువీడి చరించుచుండె-నా
కర్కశ దుర్గపర్వత వికారవనాంతర కుంజమందు సం
పర్కముతోడ-సజ్జన పథామయ సీమలమావి కౌశికం
బర్కమయూఖభీతి మతివందెదురీతిగ చంద్రశేఖరా! 12

ఉ॥ ఎచ్చటనుండనేల? హర! యచ్చట నామదిలో వసించి నీ
ముచ్చట దీర్చుకొమ్మది యబోధమహాగహనంబు దానిలో
హెచ్చుగ సాగుచుండె మదహీనగుణాళి మృగాళియూపతో
కుచ్చితవృత్తి-నావిడగొట్టి వధింపుము చంద్రశేఖరా! 13

ఉ॥ మానసరాజహంస యనమార్గములందు గమింపనేర్చునే!
ధ్యానపరోవరంబున సదాశివయోగపరీతబుద్ధియై
పూనిచరించుగాని - పరిపూర్ణ గతిన్ బరికించి ఖేచరుల్
గానమొనర్ప రక్తుండై - కామపరాఙ్ముఖ! చంద్రశేఖరా! 14

ఉ॥ ఇందునికై చకోరము - దినేంద్రుని గాంచుటకై రథాంగ-మా
నందముతో మయూరము ఘనంబునకై కమలాకరంబులో
నందముగా గమించుటకు హంస-విరీశు ప్రేయువల్లు నా
డెందము నీదుపాదముల డెందగ జూచును చంద్రశేఖరా! 15

ఉ॥ ఎండసహింపలేక పరుగెత్తఁడె? పాంథుఁడు చెట్టునీడకై
తండవమందు దీనుఁడు ప్రభాకర వహ్నిక శీతశత్య-కై
దండను గోరడే? దురితతండము దీర్పఁ దలంచు-స్వామి నీ
యండను జేరె నామది దయాకర! ప్రోవుము చంద్రశేఖరా! 16

ఉ॥ వాహిని సాగరేంద్రు బరివారసమేతగ పోయి కొల్వ న
ట్లాహవరంగమందు దరహాసముతో జయలక్ష్మి చేరియా
బాహుపరాక్రమాఢ్యు నెడబాయక కౌగిలిలో బిగించు న
ట్లాహితమయ్యె నీపదములందఁగ నామది చంద్రశేఖరా! 17

ఉ॥ ఒక్క మహానిలంబు రథపోద్ధతి రేగఁగ గడ్డిపోచలున్
మొక్కలు తీగలున్ దరుసమూహములున్ దెగిపాఱుచుండు పెం
పెక్క గమించి మించినను వృద్ధివిగల్గు మహాచలంబులన్
ద్రొక్కఁడు నెట్టనేర్చునె ప్రతఁజనమైనను చంద్రశేఖరా! 18

ఉ॥ కొండలరాచపట్టి నినుగోరి వరించిన ధర్మపత్ని-నీ
వుండెడుచోటుకొండ-వసనొక్కడకొంతగజేసికొన్న నీ
గుండెయు బండగాక యతికోమలమౌ నవనీతమయ్యె నీ
దండను జేరగా మృత్యుతారకమౌగదె! చంద్రశేఖరా! 19

ఉ॥ కాలముతీరగా నిమిషకాలము గూడవసింపనీని యా
కాలుని చండశాసనము గాలదరాచి-యకాలమృత్యువున్
గ్రోలఁగనీక బాపి వివేకమతిన్ గరుణార్ద్రదృష్టితో
నేలిన కాలకాల! పరమేశ్వర! కావుము చంద్రశేఖరా! 20

ఉ॥ సొమ్మున తండువంచెలఁగి రూకముగా జనుదెంచి ప్రాణులన్
గ్రమ్మికొనంగ భీతుఁడవు కాలుఁడు-డెందమునందు శక్తితో
ధర్మ్మ వహించు సజ్జనుని ధామము జేరవడంకుచుండు ధై
ర్యమ్మునుబాపి-చెప్పతరమా! శివశౌర్యము చంద్రశేఖరా! 21

ఉ॥ పెంచును తల్లిగా నెవఁగి-పీడరుజాతతమొందిపో క ర
క్షించును వెజ్జుగానెపుడు-శీతము నాశముగాకయుండ పో
షించును తండ్రిగా ప్రజల-శ్రీశతమౌ శివశక్తి-దాని వ
ర్షించి మదీయ పాపము నశింపగ జేయవె చంద్రశేఖరా! 22

ఉ॥ శర్కరతుల్యమౌచు మధుసారయుతంబగుపుష్పగంధసం
పర్కమహోదయాంచిత శుభంకరమౌ శివశక్తి యెట్టులా
కర్కశతర్కవాదములగాంచ శకంబగు-యోగిలోకసం
పర్కములేక దుష్కరము పారము వంటగ చంద్రశేఖరా! 23

ఉ॥ ఎన్ని పదార్థముల్ గలుగనేమి ప్రయోజనమయ్యె? యగ్ని సం
పన్నతలేకయున్న పరిపక్వముజెందునె వస్తుజాలముల్
పన్నగ పత్రపుష్పములు పట్టుదుకూలములుండి శక్తి సం
పన్నుఁడుగాకయుండిన ప్రభావము గల్గునె చంద్రశేఖరా! 24

ఉ॥ శక్తిని వెండిగా దలచు శుద్ధజలంబుగ నెంచతూవి సం
సక్తి మెయిన్ గనుంగొను పసందగు గాజుపముల్యమంచు సం
రక్తమయుండుగాగను పరాత్పర! మూర్ఖుఁడు భ్రాంతితోడ నీ
శక్తికి దూరుఁడై మెలగు భక్తమనోహర! చంద్రశేఖరా! 25

ఉ॥ సిద్ధమహావటంబు నొకచిన్నవి విత్తునమర్చియుంట-సం
బద్ధముగా ఘటంబున విభావసువున్ నెంకొల్పియుండుటల్
ముద్దుల బిడ్డలన్ జనని మోయగ లోనుదరంబునందు నీ
వద్దిర! యుంచుట మదికి నద్భుతమయ్యెను చంద్రశేఖరా! 26

ఉ॥ స్వాతిమనోజ్ఞకార్తి బడు శుక్తి పుటిందువుఁ గాకిచిప్ప సం
ప్రీతిఁగ గ్రోలినంత ఘనవృత్తినహించుచు లోకమంతు వి
ఖ్యాతిఁగ ముత్యమైతనర నచ్చెరువయ్యెడు సృష్టిలోన నీ
యాతత శిల్పవైభవము నందలి రీతులు చంద్రశేఖరా! 27

ఉ॥ క్రీడకునై సృజించుటను సృష్టిసమస్తము-ప్రాణికోటినీ
క్రీడకు నొప్పు బొమ్మలటు రీతిగ వాని విలాపచేష్టలే
వేడుకగూర్చు కార్యములు విశ్వపతీ! భవదంతరంగమున్
ప్రోడలకైన రాదెఱిగి రూపము నేయఁగ చంద్రశేఖరా! 28

ఉ॥ బ్రహ్మముఖంబుగా వెగసిదారి భవచ్ఛిరమింతయైన దా
జిహ్మములేనిరీతిగని చిత్రసుఖంబును బొందకుండె నా
బ్రహ్మనుగన్న తండ్రియు భవత్పద పద్మముగాంచ ఘోణియై
బ్రహ్మకుతోడుగా నిలిచె పాఱమెఱుంగక చంద్రశేఖరా! 29

ఉ॥ భాసిలుపీఠమూర్తి పసిపాపల నవ్వులయందు-విశ్వము
వ్యాపితమౌ పదార్థములు-భాసిలు సృష్టిమహోదయాస్తమం
వాసిత కార్యజాలముల భాసిలు-సత్యదయాగుణాఢ్యులా
వాసము చేయుచోటుల విభాసిలు నందువు చంద్రశేఖరా! 30

ఉ॥ వందనమాచరించు కరతాలముగాంచి ధరాధినేత-యా
నందముతోడ నాగరికొనర్చును దండము కర్షకుండు-చె
న్నొందుకలంబుగాంచి కవియొప్పఘటించునమస్కృతుల్ సదా
నందముతోడ మ్రొక్కెదను జ్ఞాన మొసంగవె చంద్రశేఖరా! 31

ఉ॥ అందరిలోన నీవు గలవందురు ప్రాజ్ఞులు-వారిజాత నా
నందము గొల్పు నిత్యము మహానలవంబు తరంగరూపమై
డెందము నూఁగజేయు-పలు తేవల తీవులఁగల్గజేయు-నీ
చందము వారియందెసఁగ సద్గుణశేఖర! చంద్రశేఖరా! 32

ఉ॥ బాణముగాఁగ-హోణముగ-ఛామరమౌ వృషభంబుగాఁగ-నీ
మేనివగంబుగాఁగ-కడుమించువలీమణిగాగ- నీదు వ
న్మానముపొందరే యమరనాయకులెల్ల-భవన్ముఖాబ్జమున్
గానఁగఁజేసి వన్నెచట గావఁగ లేవాకో! చంద్రశేఖరా! 33

ఉ॥ ధూర్తులు దుర్మదాంధులు ప్రదోషవిహీనులు భోగభాగ్య సం
వర్తిత చిత్తులై భువిననారతరీతి వదాన్యులైక దు
ర్వర్తనశీలురై కరము ధీకతులై మనుచుంద వారి సం
కీర్తనజేసి కాకవులు కింకరులౌదురు చంద్రశేఖరా! 34

ఉ॥ ఒక్కసహస్రధాముఁడె మహోన్నతతేజము మింటఁబర్వ ప్రా
క్దిక్కునమంది భూప్రజకు దిక్కగనేత్రసరోరుహంబు లిం
పెక్కఁగ గోచరించు పిదతెక్కగ-కోటిసహస్రధాములన్
దక్కనజేయు నీనగు సుదర్శనమొప్పదె చంద్రశేఖరా! 35

## శ్రీ వాణీ ప్రసన్నశతకము

ఉ॥ దీనులపాల దేవుడవు దేవగణాధ్యుడవంచు విన్న లో
కాన నుతింతురయ్య సమగావవె-దీనుఁడ నీదు భక్తి కా
దీనుఁడ-విన్నవేఁడుదు విధేయుడనై వరతంబు వాపరా
దీనతమాన్పి ధైర్యగుణధీయుతు జేయవె చంద్రశేఖరా! 36

ఉ॥ ఆద్యుడవంచు లోకపితవంచు నుతించు బుధేంద్ర బృందమా
హృద్యరసజ్ఞసంస్తవము సెన్నగ నతరవత్యమౌట నం
వేద్యుడుగాగ నాకు కనుపిందుగ ముందుగ గోచరింపవే
విద్యసమగ్రహించుచు నవిద్యతొలంగగ చంద్రశేఖరా 37

ఉ॥ తండవభీము! నీవపుడు పార్థునితో సమరంబు సల్పగా
గాండివ చాపదండమున గాఢముగా నడఁదెత్తి మొత్తను
ద్దండతపానికై గినుక దాల్పక మెచ్చి వరంబులిచ్చు నీ
గుండె మృదుత్వమెంచి విను గోరిభజింతుమ చంద్రశేఖరా! 38

ఉ॥ యాగమునందు దక్షపరిహాసము నోర్వక విన్నగూర్మి తా
యోగవిసృష్టదేహయయి యున్నతరీతి భవాంతరంబునం
దాగిరిరాజ పుత్త్రిగ మహాత్మ! వరింపగరాగ నామెపై
రాగము చూపకుంటివి విరాగివరుండవె! చంద్రశేఖరా! 39

ఉ॥ గంగయు నెత్తికెక్కె మఱిగౌరివి పార్శ్వము జేర్చినాడవా
యంగనబేలయంచు మఱియాదగ నున్నదె? యాడజాతి యీ
తంగమునోర్చునే? హృదయభారముతోడ చలింపకుండ-వి
న్పంగుడవీవు వీకెఱుగ శక్యమె బాధలు చంద్రశేఖరా! 40

ఉ॥ భోగవిలోలతన్ గని యపూర్వవిధంబుగ నర్ధదేహ సం
యోగముపొందె పార్వతి-వియోగమునోర్వక; శంకరా! తన
ద్యోగిగురుత్వమెంచి పురుషోత్తమ పద్మభవాదులెల్లబై
రాగిగ సన్నుతింప గనరాదుగదా! హర! చంద్రశేఖరా! 41

ఉ॥ వాసము వల్లకాఁడు మఱి వస్త్రములందుమ యేన్గుతోళ్లు నీ
వేసము జెప్పగా వినిన వెంగళి హేళన చేయుపో యికన్
గ్రాసము తిర్పె మెత్తవలె గానఁగలే దెవగాద్రిరాజు తా
దోసములెన్ని పార్వతిని తోచక యిచ్చెనె! చంద్రశేఖరా! 42

ఉ॥ ఉన్నది కామధేను-వటమన్నది మేరుమహానగంబు-నా
సన్నముగాగనుండెడు ప్రసన్నసుధాకరుడెన్నగా సు సం
పన్నకుబేర మిత్రుఁ డిక పార్శ్వమునందె వసించుగౌరి నీ
వెన్నగ భిక్షమెత్తగనునే! పరమేశ్వర! చంద్రశేఖరా! 43

ఉ॥ అంబరమంచితంబగు మహాశలతో వ్యర్థమెంచు ప్రాణు లా
డంబరతన్ వహింపక విధంబుమలేక వసింపనేర్ప చ
ర్మాంబరధారివై-గిరికుమారివిగూడి కపాలివై విరా
డంబర మూర్తిగా మెలఁగుటల్ దలపించుమ చంద్రశేఖరా! 44

ఉ॥ వాసిగ నీశ్వరుండనెడు వాక్యన కీవెనదర్థమంచు ను
ద్భాసిత భాసితద్యుతులు పండితులెల్ల వచింప-నేను నీ
వేషవిభూతి వాహన నివేశన భోజన మజ్జనాదులన్
దాసుడనై కనంగ మతి తబ్బిబు చెందెడు చంద్రశేఖరా! 45

## శ్రీవాణీ ప్రసన్నాభవతు

ఉ॥ రుద్రమహేశ చిహ్నములరూపము లస్థికపాల భూతు లీ
క్షుద్రమహీతలంబున ప్రశాంతమయుండు వరుండుపొంది వి
శిద్రతరుద్రుఁడై -వియమ విశ్వత పీశ్వరుఁడై వెలంగు న
భద్రమహాపదంబున యశోధరుఁడై హర! చంద్రశేఖరా! 46

ఉ॥ ఆరయ పంచభూతము లహర్పతి డిందుడు సోమయాజినీ
ధీరమనోజ్ఞదేహముగ తేజమెలర్పగనొప్పి సృష్టి సం
హారభవాద్భికంబుల మహాద్భుత రీతిగ చేయునప్పుడా
వారిజలోచనాది వరభక్తులు గాంతురె? చంద్రశేఖరా! 47

ఉ॥ ఎందఱువేఱ దేవతలహీనవరంబు లొసంగ నేర్తురే?
కందళితాంతరంగులయి-కంజభవాది బుధేంద్రులెల్ల నీ
యందువసించు సారము పొందుగ-విమ్న శసంగనోడరే?
వందిత సత్యలోక వరపద్మ సరోవర! చంద్రశేఖరా! 48

ఉ॥ పాములు సొమ్ములయ్యె-మఱివాహనమైనది యెద్దు-గౌరి నీ
భామ-మదేభ చర్మములు వస్త్రములై తనరారె కొండ నీ
ధామము కాలకూట విషధారలు నీరములై ననేమి? యో
స్వామి మహేశమంత్రము మనసా బుధులెప్పుడు చంద్రశేఖరా!

ఉ॥ దక్షముగాగ శక్తిని గభీరమనంబున బుచ్చుకొంచు నీ
వక్షమునైన ముక్తిని మహాదరమొప్పగ భక్తకోటికిన్
దక్షత మీరగా నొసఁగి తాలిమితో భువినెల్లగాచు నీ
దీక్ష నుతింప శక్యమె? మతిన్ బరికింపఁగ చంద్రశేఖరా! 50

ఉ॥ దైన్యము నా మనంబున విధాతలిఖింపఁగ జూచి నీవు-నా
హైన్యము బాపినాఁడవు దయార్ద్రకటాక్ష సమీక్షణంబులన్
ధన్యతగాంటి సాంబశివ! దారుణమౌ విధి లేఖనంబులన్
శూన్యము చేసినట్టి నిను స్తోత్రమొనర్తును చంద్రశేఖరా! 51

ఉ॥ పక్షిగ పుట్టినన్ చటులపన్నగమై తనమొందినన్ భువిన్
మక్షిక జన్మమెత్తినను భావములోపల నిన్నెగొల్తు నీ
వక్షయమౌ సుఖంబు మహాత్మ! నిరంతర మిచ్చువాఁడవై
యాక్షితి నేలుచుండ దయమెక్కుడ నాకిక చంద్రశేఖరా! 52

ఉ॥ లూతకు మోక్షమిచ్చితి వలోల మనంబున నిన్నుగొల్వ-నం
పూతచరిత్రతో నెసగె పూర్ణమతిన్ భజియింప సామ-నం
ఘాతము లేని మోక్షమొనగంగ కరీంద్రము నైక్యమయ్యె-నీ
చేతమునందు బోయడు వసింపడె యీశ్వర చంద్రశేఖరా! 53

ఉ॥ రాముఁడు పూజచేసె వరిరామపథంబున-రావణాసురుం
డేమరునే తలంపఁగ మహీతలమందున కోటిలింగముల్
స్వామి! యిదేమి చిత్రము వశంవదరీతి చరించినాఁడవు
ద్దామ పరాక్రమాఢ్యుఁడుదాత్తత మీరగ చంద్రశేఖరా! 54

ఉ॥ కామవిరోధివౌచును కామునితండ్రి సఖుండవైతి-వా
సోమజవై ( యెసగి సన్నుతి చేతువు నాగరక్షకున్
నేమముతోడ-సదాశివ! నినీతులు మెత్తురె నీదుచేష్టలో
స్వామి! భవద్విలాసము అసాధ్యములేరికి చంద్రశేఖరా! 55

ఉ॥ పాతకజాలమెప్పుడు నపారముగా నొనరించి మాసిపో
వాతతపుణ్యతీర్థముల సద్దుమణంగ మునింగినంత నా
పాతకముల్ తొలంగునె. ప్రణావముగల్గనె! ముక్తిదక్కునే!
పీతదయామరాగ పటపీవశరీరికి చంద్రశేఖరా! 56

ఉ॥ శాంతిజపాదు లెన్నగ విషాదములన్నితొలంగజేసి వి
శ్రాంతిచెలంగనిచ్చునవి కామకరీత మనస్కులైనరుల్
భ్రాంతిని నొనర్చుచుందురు పరాత్పర! పాపపథానువర్తివి
భ్రాంతిభరించునే? కడకు సౌఖ్యము బొందునె చంద్రశేఖరా! 57

ఉ॥ పూజయొనర్పగా హృదయ పుష్పము నర్పణసేయలేక యా
వ్యాజముతోడ పూలకయి వాడల వీథుల దొడ్లతోటలన్
మోజునవహించి పోగువిలమూర్ఖులు కోరికలిచ్చు దేవతా
పూజకు నీకొసంగదగు పుష్పములున్నవె చంద్రశేఖరా! 58

ఉ॥ అర్కసమానమైన తతదాత్మనెఱుంగతరంబె భక్తి సం
పర్కములేనివానికి వివర్కరసానపరీత బుద్ధియై
తర్కకరీతి కందరము గొమ్మగజేసి పఠించ వేదముల్
తర్కవితర్కమున్నకర! నిరారితకిల్బిష! చంద్రశేఖరా! 59

ఉ॥ ఇంద్రుడు చంద్రుడందు పరమేశ్వరుడందు సుమిత్రుల్ వత
ప్పాంద్రతమీరగా జముడు పారవిహీనఘనిన్ మథింప సం
దేంద్రియులోలురై కరకు నేమింలించు నకీర్తిదక్కని
తంద్రత విమ్మగొల్వ కుశనంయుతు జేయవె? చంద్రశేఖరా!

ఉ॥ పొట్టదరపూరణార్థము-యశోవిభవంబుల నెంచకుండ కా
కోదరభూషణా! ఖలులగూర్చి నుతింపగనేల? దావికా
వేదన పొందనేల? పరివృత్తుల బాధపడంగనేల? యా
ఖేదముపోదె నీపదము కీర్తనసేయఁగ చంద్రశేఖరా! 61

ఉ॥ కన్నులలోని కావరము గాంచగనీదు భవత్స్వరూపమున్
వన్నెగనోటిదుర్మదము పల్కగనీదు భవత్ప్రశంసలన్
ఉన్నతపీనబాహుయుగ మొప్పదు చేయ భవత్పదార్చనం
పన్నదురాత్ములైన జనపంక్తికి నెప్పుడు చంద్రశేఖరా! 62

ఉ॥ కష్టము పెట్టుకున్న వినుగానఁగ రారవి మానవాళికిన్
దుష్టవిధానముల్ గరపి దోషములన్ బచరింపజేసి యా
కష్టపరంపరల్ గలుగ గావఁగ వచ్చెది నీకులీలల
స్పష్టముఁ యొక్క నామదికి భావనసేయగ చంద్రశేఖరా! 63

ఉ॥ వింతగ గోచరింప వృథివీతలమంతు భవత్స్వరూపమా
వంతయు గాంచకుండ విమమంత్రప్రయత్నము సేయకుండదు
శ్రాంతపరాయణుల్ ఖలులు శిష్టుల మార్గము రూపమావగా
దొంతులుగాగ బెట్టెదరు దోషములెన్నఁగ చంద్రశేఖరా! 64

ఉ॥ పాపములెన్నియైన నెతలాయక చేయువకుండు గూడ నం
తాపభయాది భావముల దప్తుడునై శివరాత్రినాఁడు నీ
దీప వివేదనంబు లోకశివఁగనంగ భవత్కటాక్షముల్
పాపములన్నిపోఁగడగి పావను జేయవె చంద్రశేఖరా! 65

ఉ॥ పువ్వులలోని సౌరభము పున్నమివెన్నెలలో ప్రసాదమున్
నవ్వులలోని మంజులత నాకమునందలి శీతలత్వమున్
అవ్యమందు మై బిగువు-శంకర! నీవాసగంగ పొంది నిన్
గవ్వకు లెక్కసేయరు జగంబున దుష్టులు చంద్రశేఖరా! 66

ఉ॥ దుష్టులకిచ్చు దానము అధోగతి కీర్తి వదాన్యశేఖరున్
కష్టపరంపరల్ గలుగ గాఱియబెట్టు-కృతజ్ఞతాగుణా
విఘ్నవిదూరచిత్తుడయి వెన్కనుండే హనుమానురుండు నీ
కిష్టుడుగా చరించి ఉదకెగ్గొనరింపగ చంద్రశేఖరా! 67

ఉ॥ ఒక్కకరంబుతోడ తనయక్కను దెల్పగ రావణుండుకై
పెక్కు మనంబుతోడ పరమేశ్వర! విస్మితింపకుండ మై
వెక్కగ వెండికొండ నదలెత్తగ నెత్తినమాది కిన్కతో
తక్కపితేవి కావరము రాలగ నొక్కవె చంద్రశేఖరా: 68

ఉ॥ కామము బాసినన్ మదివిగల్గను జీపికి రాగమంచు నా
కాముని జంపి గౌరిని ప్రగాఢమతిన్ గయికొన్న విన్న నే
కామింగ నామతించితి వికారగతిన్ విరతంబు శంకరా!
ప్రేమయవంగ నర్థము నెఱింగితి విప్పుడు చంద్రశేఖరా! 69

ఉ॥ క్షేమము యోగమున్ గలుగజేయు జగజ్జనకుండవీవు-నా
క్షేమము చూడమంతనుట కేవలమౌ పునరుక్తియౌను నా
స్వామి! పరోపకార గుణసాగర. యీ భువనత్రయంబు నీ
ధామము-జెప్పనేల? మఱి ధర్మగుణాకర! చంద్రశేఖరా! 70

## శ్రీవాణీ ప్రసన్నాఽభవతు

ఉ॥ సంధ్యయె వర్షకాలముగ సారసనేత్రుమృదంగనాదమే
వంధ్యముగాని వారిదరవంబగు గర్జనగాగ దేవతా
మాంద్యమనోజ్ఞబాష్పజలమాలికలొప్పగ వర్ష ధారగా
సంధ్య మయూరియై గిరిజ సల్పదె నృత్యము చంద్రశేఖరా!

ఉ॥ ధైర్యము కోటగోడగ-నుదాత్తగుణాళిమహాచమూసమూ
హార్యవిశేషమై పరగ-నద్భుతమౌ పరిఖాజలంబు గాం
భీర్యముగా-మనోహర నవీనపదార్థచయాత్తసౌధమై
యార్యమనంబు రాజిలె విహారము సల్పుము చంద్రశేఖరా!

ఉ॥ పొందుగ వేదసంచయ మపూర్వపయోబ్ధిగ సాధనంబు నా
మందరపర్వతంబుగ-సమస్త గుణాగుణ బృందమెల్ల పెం
పొందు సురాసురాళిగ మహోన్నతరీతి నమర్చి చిల్కనా
నంద సుధా ప్రవాహము ఘనంబుగ నొప్పదె చంద్రశేఖరా!

ఉ॥ పండితులై నవాంఛ శివశక్తి సహాయమునన్ గమించి యు
ద్దండ మహారిషట్కము వదల్చి మనంబునమంది ధైర్యవే
దండము నెక్కి-రౌద్రమయ దండశిలీముఖపంక్తి భక్తి-కో
దండము సందమర్చుచు విదల్చి వధింపదె చంద్రశేఖరా! 74

ఉ॥ సత్యదయాగుణాళి మనసా వచసా భజనంబు జేసి-సం
స్తుత్యముగా క్రియాదికము తోషమెలర్పగజేయు-భక్తి పాం
గత్య సుఖానుభూతిగని కామిత సత్ఫలదాయకుండ వై
నిత్యము బ్రోచు విష్ణుగసనేత్రుడె యీశ్వరః చంద్రశేఖరా!

ఉ॥ ఎండకు వానకున్ జడియకెప్పుడు సాగి-హలంబుదాల్చి పై
దండమువంచి కర్షకుడు తన్మయుడై పొలమందు నిల్చి క్రై
దండనొసంగుమంచు నొక దండము పెట్టిన-మెచ్చి యండగా
నుండవె గండముల్ గడవ నుర్వినెసంగుచు చంద్రశేఖరా! 76

ఉ॥ నిద్దురలోన గన్నకల నిక్కమటంచు దలంచు వాడె-యా
నిద్దురనుండి మేల్కొని-వినీతమతిన్ గని-దాపిలో జ్ఞానసం
బద్ధతనెంచి సిగ్గుపడి-భావములోపల భోగభాగ్య సం
బుద్ధిని తూలనాడి-నినుపొందగ జూచును చంద్రశేఖరా! 77

ఉ॥ స్వామి! భవత్కృపావిభవసారము తోడ సవిద్యపోవు హృ
త్సీమను వీడి-వ్యక్తులకు జెందు నయంబు-మహాత్ముడౌచు నీ
ధామములో వసించుచు సదాశివతత్వము బొందునంత్రు సం
క్షేమము గూర్చి నీదు పదసీమను చేర్చవె చంద్రశేఖరా! 78

చ॥ నిత్యము సత్యమౌ సతత నిర్మలమౌ శివతత్త్వ మొందిదు
ష్కృత్యములార్చి-సద్గతుల సాగగజేసి-మనంగ-సాధు సాం
గత్యములంబుగూర్చుచు-జగన్నియమంబును నిర్వహింప-నీ
భృత్యులగావవే! వరద! విశ్వపతీ! హర! చంద్రశేఖరా! 79

ఉ॥ నిన్నుస్మరించుచు న్నెపుడు నీచరణంబుల పూజసేయుచున్
పన్నగ నీపురాణములు వ్యమతిన్ వినుచుండు వాడె-య
త్యున్నతుడౌగదా! ప్రతికియుండగ ముక్తుడు వాడెచూడ సం
పన్నచరిత్రుడై మను ధ్రువంబగు రీతిని చంద్రశేఖరా! 80

ఉ॥ కోపముతో ప్రసన్నమయ తుష్టిని పుష్టి నొసంగి-పాపసం
శోషణ మాచరించి-భవశోకము దల్చి పిదల్చి నెట్టు-నీ
రూపణమున్ వినంగ సుతభక్తి పరీతమతిన్ మెలంగు నీ
దాసుని బ్రోవ వేడెద! సదాశివ! శ్రీకర! చంద్రశేఖరా! 81

ఉ॥ కన్నులు నిన్ను గాంచుటకు-కర్ణము లెన్నగ నీదు గాథలన్
జెన్నుగ నాలకించుటకు-జిహ్వ భవన్మహిమంబు లొత్తి సం
పన్నవిధిన్ వచించుటకు-భావము నీస్మరణంబు సేయగా
దిన్నగ జేరుచుండెను-విధేయమతిన్ హర! చంద్రశేఖరా! 82

ఉ॥ సాగరమధ్యమందు తెరచాప నశించిన నావమాడ్కి నా
వేగతరంగ సంచలిత వీధి-చరింప, తరించునో? సము
ద్వేగముతో పయోధిజల వీచికలందు మునుంగునో? మహా
భాగ! యెఱుంగ-నా బ్రతుకు పారము జేర్పుము చంద్రశేఖరా!

ఉ॥ ఏబ్బగమించుచుండె పరమేశ్వర! యేబడిదాటి వెందమా
కిశ్చ్యము లేని గజ్జమయి కానల కోనల కొండలెక్కి మై
ద్రెళ్ళగ సేగుచుండె చెలరేగి వికారపథంబు నందు-నం
దిల్లగ జేయుమయ్య భవదీయమతంబున చంద్రశేఖరా! 84

ఉ॥ నిత్యము నీ పదంబులకు నీదరిజేర్చ సపర్య సేయ సాం
గత్యము గల్ల జేయుము-జగంబున నిత్యమొనర్చు నట్టిదు
ష్కృత్యము లార్చి నామది ప్రశాంతపథంబున సాగజేసి సం
స్తుత్యచరిత్రుగాగ పరితోషము నార్చుము చంద్రశేఖరా! 85

ఉ॥ సజ్జనసేవయందు మతి - సత్కృతిగానమునందు నీమమున్
సజ్జగమందజేసి - సముదాత్త మనోహర కావ్యకర్తగా
నిజ్జగమందు వెల్గగ - సహీన పథంబున సాగ నీవె నా
కొజ్జగనుండి దీవెనల నొప్పునొసంగవె చంద్రశేఖరా! 86

ఉ॥ ఆపదవెంట నాపదల నార్తులపై కురిపింప - వారలున్
పైపగలేక వావిని - విషాదముగా మరణించుచుండ నీ
ప్రాపునకే కళంకమగు భాగ్యపరాయణ పక్షపాతమున్
గాపదనంబు నీకు పరిగాదు - మహేశ్వర! చంద్రశేఖరా! 87

ఉ॥ ధర్మము సత్యమున్ దలచి దారి వితప్పక సాగునట్టి యా
కర్మఠులన్ నిరంతరము కష్ట పరంపరలావహింప - స
ద్ధర్మము మీఁద నమ్మకము, దార్ఢ్యము కల్గునె? మానవాళికిన్
ధర్మదయాస్వరూప! ఖలధర్మ వినాశక! చంద్రశేఖరా! 88

ఉ॥ విత్తు జనించెనో మొదట - వృక్షము పుట్టెనొ తొల్త - యంచు నీ
యుత్తరమే కనంబడని యుత్తమ ప్రశ్న మనుష్యులందు రే
కెత్తగజేసి శివ మహి నెవ్వరికిన్ దలమోదుకొన్న రా
దుత్తరమింతయైన - మతికొత్తగ దెల్పవె చంద్రశేఖరా! 89

ఉ॥ కాకలుదీరినట్టి రణకార్యధురంధరు లెందరెందరో
వీకను నీకుమారునికి వేమరు దండము పెట్టిపెట్టి యా
ప్రాకట కార్యసిద్ధికి నుపాయముతో గొనసాగుచుండన
ప్పోకిరి వంకరంబగుట చోద్యమె యీశ్వర! చంద్రశేఖరా! 90

శ్రీవాణీ ప్రసన్నాభవతు

ఉ॥ కాముని గెల్చువాఁడెవఁడు? గాంచఁగ-కామపరీతుఁడై రమా
కామిని దాల్చెఁడే హరియు వక్షమునందు-పితామహుండు వా
గ్భామను జేర్చెఁడే పరమశిష్టుఁడు జారఁడనౌర! నీకథల్
స్వామి! సదాశివా! పలుక కావ్యమె యుత్తరి చంద్రశేఖరా!

ఉ॥ కాముని బుగ్గిచేసితివి గాసిపడన్ రతి- గౌరిఁగూడ నా
రామములో విహరించుట విరామములేక తపించుటేలొ? యో
భీమపరాక్రమాఢ్య! కరుదేలనె? భావజుడౌర పార్వతీ
దామము విన్నఁ జేర్చె జయదంభము లేలిక? చంద్రశేఖరా! 92

ఉ॥ బిచ్చమునెత్తువాఁడెవఁడు పేరువహించె మహేశుఁడంచు? పై
పెచ్చు దిగంబరుండెవఁడు పెన్నిధియయ్యెను సమస్తసృష్టికిన్,
కుచ్చితమౌ విషంబు దనగొంతుకలోన వహించి లోకముల్
మెచ్చఁగనుండె నెవ్వఁడు? సమేలఁగతిన్ శివ, చంద్రశేఖరా 93

ఉ॥ కంఠబిలంబునన్ గలుగ-గావరమయ్యెడి పొంగుతెత్త-బ్ర
హ్మాండమునందు నీయునికి నక్కటసమ్మతు-జీవితంబులో
గండములెల్ల కొందలయి సుందరమూర్తిపదంగ నుండ ను
ద్దండులఁ గూడ కిమ్మనక చందముపెట్టరె చంద్రశేఖరా! 94

ఉ॥ కన్నఁడొసంగగా బొటనుబొందముతింటివి-పోరిలోన వా
గున్నఁడు వింటితోడఁ బడగొట్ట సెబాసని మెచ్చుకొంటి వా
యన్నులమిన్న గౌరి "మరియాదను తప్పెవితండు నెట్టనే"
యన్న ముదంబుతోడ దరహాసమొనర్చితె చంద్రశేఖరా! 95

శ్రీ వాణీ ప్రసన్నా భవతు

ఉ॥ ఒప్పితివింటిదెబ్బ-మనసొప్పగఁ రోకటిపోట్లు తింటి-వా
యప్పుడు రప్పలన్ మునుగునట్లుల కొట్టిన నొవ్వుకొంటి వా
గొప్పదనంబు నోరిమియు గూరిమి చెప్పగా నేరికౌను మా
యప్పః సదాశివా! జగములన్నిటి జూచిన చంద్రశేఖరా! 96

చ॥ ఏకెక్కుడుబాశభేదమున నీదుశిలాప్రతిమన్ దలంచి సొ
రెక్కఁగ చెక్కినట్టి సును పెక్కన శిల్పమటంచు నెంచి యిం
పెక్కఁగఁ జూచు రక్తుఁడు మహీతలమందు ప్రతిపత్తితో ధరు
పెక్కన దైవమంచు మదినెంచును భక్తుఁడు చంద్రశేఖరా! 97

ఉ॥ ఎన్నఁడు గల్గునో గద! మహేశ! భవత్పద పద్మయుగ్మమున్
దిన్నగ ఫాలభాగమున తేకువమై ధరియించి మించి "యా
పన్నశరణ్య! సాంబశివ! భర్గ! గిరీశ?" యటంచు నిన్ను సం
పన్నముగాపగఁ బిల్చి ప్రార్థన సేయగ చంద్రశేఖరా! 98

చ॥ మంగళమంబికాపతికి-మంగళ మిందుకళాకిరీటికిన్
మంగళమద్రిచాపునకు - మంగళ మంచితమోక్షదాయికిన్
మంగళమాదిదేవునకు - మంగళ మాత్రిసమస్తహారికిన్
మంగళమయ్య సాంబ! శుభమంగళమీశ్వర! చంద్రశేఖరా! 99

ఉ॥ వ్రాసెను శ్రీనివాసకవిరాయఁడు శ్రీకరవత్స గోత్రుఁడు
ద్భాసిత సాహితీ ప్రియుఁడు భాసిలురీతుల చంద్రశేఖరా
వాసితమౌ శివతత్త్వము ప్రకాశమయమౌ శతకోత్పలంబులన్
వాసివహించ సంస్తవము భక్తజనావన చంద్రశేఖరా! 100

శుభం శుభం శుభమ్

# తప్పొప్పుల పట్టిక

| పుట | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 1 | 15 | పునర్భవాభ్యాం | పునర్భవాభ్యాం |
| 1 | 17 | శివాభ్యాం | శివాభ్యాం |
| 2 | 18 | చల్లార్చునదియు | చల్లార్చునదియు |
| 3 | 8 | జటాబారోదారం | జటాగ్రారోదారం |
| 4 | 15 | ఫలములవిచ్చు | ఫలములవిచ్చు |
| 10 | 12 | జన్మము | జన్మలు |
| 14 | 2 | ప్రముభో | ప్రముఖో |
| 16 | 6 | వరశిరశ్చుకుష్కం | పరశిరశ్చుకుష్కం |
| 22 | 3 | కథమి | కథమిహ |
| 25 | 8 | మహోక్షస్య | మహోక్షస్య |
| 25 | 9 | మాష్ట | ఉమాశ్లిష్ట |
| 26 | 2 | న-యనే | నయనే |
| 27 | 1 | వికటనే | వికటస్థే |
| 27 | 8 | గృహనే | గృహస్థే |
| 28 | 4 | స్వామిన్ | స్వామిన్ |
| 3. | 3 | జ్వాలాకరం | జ్వాలాకరం |
| 33 | 3 | స్వామి | శ్వామి |
| 35 | 5 | దురంరస్య | దురంధరస్య |
| 37 | 1 | సుమనస్సంఘా | సుమనస్సంఘా |
| 37 | 7 | మతాద్వి | మత్వా |
| 38 | 2 | పూరా | పూర్ణ |
| 39 | 13 | హృదయారవిదపురము | హృదయారవిందపురము |
| 41 | 1 | రుచియశ్వర్యాయ | రుచిరైశ్వర్యాయ |
| 4 | 12 | మృత్యుజయా | మృత్యుంజయా |
| 42 | 11 | మామాక | మామక |
| 44 | 4 | కుతోభీ | కుతోభీః |

| పుట | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 49 | 12 | ఆలల | ఆలవాల |
| 50 | 9 | శ్లోతిశిర | శ్రుతిశిరం |
| 52 | 14 | కంఠో | కంఠో |
| 60 | 11 | ఛాయాతరుం | తరోః ఛాయాం |
| 69 | 4 | పవ | స్తవ |
| 75 | 4 | సుస్థిర | సుస్థిర |
| 80 | 9 | వఫలం | సఫలం |
| 83 | 3 | అత్యంతం | అత్యంతం |
| 84 | 9 | మఃన | మనః |
| 87 | 1 | బాణత్వ | బాణత్వం |
| 89 | 8 | సిధో | సింధో |
| 90 | 1 | జలధినమథరక్షో | జలధిమథవరక్షో |
| 94 | 4 | ద్రూపిణా | తద్రూపిణా |
| 99 | 10 | వశ్యుతి | యచ్యుతి |
| 104 | 12 | కవ్యకా | కన్యకా |
| 108 | 7 | గవ్మతులు | గమ్మత్తులు |
| 109 | 19 | చంద్రశేరా | చంద్రశేఖరా |
| 115 | 12 | వెన్నగ | నెన్నగ |
| 116 | 11 | గాటనీ | గాటితో |
| 117 | 18 | పామజపై | పాముజపై రిపై |
| 118 | 7 | భ్రాంతివి | భ్రాంతివి |
| 121 | 7 | వదార్థ | పదార్థ |
| 121 | 15 | రేద్రమయ | రౌద్రమయ |
| 121 | 20 | త్తువె | నేర్పునె |
| 122 | 2 | దండము | దండము |
| 122 | 8 | హొందగు | హొందగ |
| 122 | 10 | హత్పుమ | హృత్పుమ |
| 122 | 13 | విత్యము | విత్యము |
| 123 | 21 | పపర్య | పవర్య |



## పి.వి. శ్రీనివాసమూర్తి గారి గ్రంథములు

**ముద్రితములు :-**

1. నిగమశర్మోపాఖ్యానము (సమగ్ర వ్యాఖ్యానము)
2. శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్రము (ప్రతిపదార్థ సహితము)
3. ఉన్నమాటలు:- (సామెతలు జాతీయములు పద్యరచన.
4 శ్రీ శివానంద సంస్తవము. (ప్రథమభాగము)

శ్రీ శంకరులవారి శివానందలహరికి సంస్కృతాంధ్రాన్వయసహితము

ద్వితీయభాగము శ్రీ చంద్రశేఖరసంస్తవము (స్వతంత్రము)

**అముద్రితములు:-** (అచ్చునకు సిద్ధముగా నున్నవి)

1. సుందరకాండ (వాల్మీకి సుందరకాండకు పద్యానువాదము)
2. ఆకాశరామన్న శతకము 3. పోతనకవితాశిల్పము (విమర్శ)
4. కాకరాయ త్రిశతి (అన్యాపదేశము పద్యరచన)
5 తెలుగు మరికారము - తియ్యని తెలుగు (విమర్శ)
6 శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యకళాశాల చరిత్ర (పద్యగ్రంథము)
7 సంవిధానచక్రవర్తి (నాచనసోముని ఉత్తరహరివంశముపై విమర్శ)
8. పద్యవిద్యా వినోదిని (విమర్శ)
9. అప్పకవీయతత్త్వప్రకాశిక (అప్పకవీయ-తృతీయాశ్వాసమునకు వ్యాఖ్యానము)
10. చంద్రాలోక ప్రమోదిని 'ఆంధ్రచంద్రాలోకమునకు వ్యాఖ్యానము
11. అవధాన విజ్ఞానకౌముది. 12. యయాతిచరిత్ర (వ్యాఖ్యానము)